/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
శనివారం
28-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 269
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, శనివారం, తిథి : పౌర్ణమి ఉ.04.17 వరకు, నక్షత్రం: రేవతి, ఉ:07.31 వరకు, వర్జ్యం: సా.03.01-04.32 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.48-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.08-10.34 వరకు



## కాంగ్రెస్ ఓ పాత ఫోన్..

2014లోనే కాలం చెల్లిన ఫోన్లను వదిలేశారు

కాంగ్రెస్‌పై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు

మా హయాంలో 4జీని విస్తరించాం

వేగవంతమైన 5జీ తర్వాత..

ఇప్పుడు 6జీ వైపు అడుగులు వేస్తున్నాం

దేశం విజయాలను సాధించింది

ప్రధాని నరేంద్ర మోడీ

వివరాలు.. 2లో



## సవాళ్లను అలవోకగా ఎదుర్కోవాలి

ఐపీఎస్‌ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు హాజరైన అమిత్‌షా

175 మంది ఐపీఎస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అమిత్‌షా

దేశానికి సేవలు అందించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

ప్రజల భద్రత అందించడంలో మనసులు గెలవాలి

త్వరలో నేర చట్టాల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు సవాళ్లు విసురుతున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్షా అన్నారు. కర్తవ్య నిర్వహణలో అమరవీరుల బలిదానం ప్రేరణ కావాలని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. 175 మంది ట్రైనీ ఐపీఎస్‌లు శిక్షణ పూర్తి చేసుకోవడంతో ..మిగతా 6లో



## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లోకి మోత్కుపల్లి, నేతి విద్యాసాగర్, దిలీప్ కుమార్

కుటుంబ పాలనను అంతం చేస్తా

కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు గెలవబోతోంది

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

2



## ఆలోచించి ఓటెయ్యాలి

ఎవరి వైఖరేంటో గమనించాలి

పాలేరులో కరువును పారదోలాం

కందాళను గెలిపిస్తే దళితబంధు ఇస్తాం

డబ్బు కట్టలతో, అహంకారంతో

ప్రజాస్వామ్యాన్ని కొంటామంటున్నరు..

పూటకో పార్టీ మారేవారికి అవకాశమివ్వొద్దు

పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

తుమ్మల, పొంగులేటిపై విమర్శలు

**ఖమ్మం, అక్టోబర్ 27 (మనం బ్యూరో):**

ఎవరి వైఖరేంటో గమనించి ఆలోచించి ఓటెయ్యాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. ఎవరో చెప్పారనో.. ఎవరో ఏదో ఇచ్చిండని మోసపోయి ఓట్లు వేయద్దు' అని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెర్వు గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. పూర్తి కరువు ప్రాంతమైన పాలేరు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టు కట్టి నీటిని పారించామని, ఇప్పుడు కరువే లేకుండా పోయిందన్నారు. అనేక రకాలుగా పార్టీలు మారుతారు. వాళ్ల పదవుల కోసం, అవకాశాల కోసం పార్టీలు మారి మాటకూడా మార్చేవారు మనమధ్యనే ఉన్నారు. ఏ పార్టీ, ఏ గవర్నమెంట్ ఏం చేసింది.. ప్రజల కోసం ఆలోచించింది.. మళ్లీ మేనిఫెస్టో.. వాగ్దానం ప్రజల ముందుపెట్టింది. ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఇది చైతన్యం ఉన్న ప్రాంతం. కమ్యూనిస్టులు చాలాకాలం ఎమ్మెల్యేలుగా ఉన్న పని చేసిన ప్రాంతం. ఉద్యమాలు జరిగిన ప్రాంతం. నీతి, నిజాయితీతో, చిత్తశుద్ధితో, ప్రజల కోసం.. ..మిగతా 2లో

## రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలి

24 గంటలు కరెంటు కావాలన్నా.. 3 గంటల కావాలా

మహబూబాబాద్‌లో శంకర్ నాయక్‌ను గెలిపించాలి

మానుకోట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



వివరాలు.. 2లో

## కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటేస్తే మజ్లిస్‌కు వేసినట్లే

తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ప్రత్యేక నిధులను కేటాయించింది

దళితులు, బిసిలను మోసం చేసిన గులాబి పార్టీ: కేంద్ర మంత్రి అమిత్‌షా

విద్యావైద్యానికి బీజేపీ పెద్దపీట వేస్తుంది

అవినీతిని సమూలంగా రూపుమాపుతాం

రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా కొనసాగుతున్న నియంతృత్వ, కుటంబ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా విమర్శించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి జనగర్జన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజనుద్దేశించి మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా రెపరెపలాడుతుందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి సిఎం కేసిఆర్ మోసం చేశారని, అంతేకాకుండా దళితులకు మూడెకరాల ..మిగతా 6లో

## పీఓకేలో ప్రజల్ని పాకిస్తాన్ జంతువుల్లా చూస్తోంది

జమ్మూకాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు సంబంధం లేదు..

యూకే పార్లమెంట్‌లో పీఓకే ప్రొఫెసర్..

2





## రామ మందిరం సిద్ధం

చిత్రకూట్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుంది

సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, మన పురోగతి, గుర్తింపు కూడా: ప్రధాని

2



## ఓపీఎస్‌ను ఏ ప్రభుత్వం ఆపదు

ఉచిత ల్యాప్‌టాప్‌లు, సబ్సిడీ ఎల్‌పీజీ..

ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే నష్టాలకు రూ.15 లక్షల బీమా

రాజస్థాన్‌లో కాంగ్రెస్ హామీల వర్షం

2

### మంచిమాట

ఎంత బాగా బండిని లాగినా
గుర్రానికి దెబ్బలు తప్పవు
ఎంతో రుచికరమైన
పండ్లను ఇచ్చిన చెట్టుకి
రాళ్ల దెబ్బలు తప్పవు
అలాగే ఎంత గొప్పవాడిగా
ఎదిగినా కొందరి
విమర్శలు తప్పవు

శుభోదయం



## సెకండ్ లిస్ట్ రిలీజ్

45 మందితో తెలంగాణ కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ తన రెండో జాబితాను శుక్రవారం విడుదల చేసింది. 45 మందితో ..మిగతా 2లో

## కులం, మతం కాదు.. గుణం చూసి ఓటెయ్యండి



అభివృద్ధి నా కులం, సంక్షేమం నా మతం..: మంత్రి కేటీఆర్

కాంగ్రెస్- బీజేపీ వాళ్ళకు మాత్రమే అభివృద్ధి కనబడటం లేదు..

కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది

సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం : మంత్రి కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27 (మనం న్యూస్):** రాజన్న సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ ..మిగతా 2లో

## అబద్ధాన్ని అందంగా చెప్పేవాడే కేసీఆర్..

ఎన్నికల్లో స్వతహాగా గెలవలేని కవిత..

ఇతరులను ఎలా గెలిపిస్తుంది

ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** లోకల్, నాన్ లోకల్ అనే వారికి ఒకటే సమాధానం చెబుతున్నాను అని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. బ్రోకర్ ముఖ్యమంత్రి కొడుకు సిరిసిల్లలో లోకల్ అయినప్పుడు ధర్మపురి శ్రీనివాస్ కొడుకుగా నేను లోకల్ నే అవుతాను అని ఆయన వెల్లడించారు. నేల తల్లి నుదిటిన తిలకం పెట్టిన యువతది ఈ కోరుట్ల ప్రాంతం.. నేను ఇక్కడి నుంచి పోటీ చేయడం నా పూర్వజన్మ సుకృతం.. కోరుట్ల నియోజకవర్గం రాజకీయాల్లో పెను ..మిగతా 2లో

## కాంగ్రెస్ ఓ పాత ఫోన్..

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 : 'ఇండియా మొబైల్ కాంగ్రెస్'లో కాంగ్రెస్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు ప్రధాని నరేంద్రమోడీ. శుక్రవారం మొబైల్ కాంగ్రెస్ ఏడో ఎడిషన్‌ని ప్రారంభించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గురించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని 'పాత ఫోన్'గా అభివర్ణించారు. 2014లోనే ప్రజలు ఆ ఫోన్లను వదిలేసి దేశ గతని మార్చే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఆయన అన్నారు. 'కాలం చెల్లిన ఫోన్లలో పనిచేయని స్క్రీన్లపై ఎన్ని సార్లు స్వైప్ చేసి, ఎన్ని బటన్లు నొక్కిన ఫలితం ఉండదు. రిస్టార్ట్ చేసినా, బ్యాటరీ మార్చినా ప్రయోజం ఉందు. గత ప్రభుత్వంలో కూడా ఇలాంటి స్థితిలోనే ఉండేది' అని ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. 2014లోనే ప్రజలు కాలం చెల్లిన ఫోన్లను వదిలేశారని, ఈ దేశానికి సేవ చేసేందుకు మాకు అవకాశం ఇచ్చారని, 2014 కేవలం ఒక తేదీ మాత్రమే కాదని, అదో పెను మార్పు అంటూ ప్రధాని వ్యాఖ్యానించారు. గతంలో 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో ఏం జరిగిందో అని యూపీఏ హాయంలోని 2జీ కుంభకోణాన్ని ప్రస్తావించారు. మా హయాంలో 4జీని విస్తరించాం, కాని ఒక్క మచ్చకూడా పడలేదని కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టారు. 6జీ టెక్నాలజీలో భారత్ ప్రపంచానికి మార్గనిర్దేశంగా నిలుస్తుందని మోడీ అన్నారు. వేగవంతమైన 5జీ టెలిఫోన్ నెట్వర్క్ తీసుకొచ్చిన తర్వాత, ఇప్పుడు 6జీ వైపు అడుగులు వేస్తున్నామని దేశం సాధించిన విజయాలను ప్రధాని గుర్తు చేశారు. 5జీ అందుబాటులోకి వచ్చిన ఏడాదిలోపే దేశవ్యాప్తంగా నాలుగు లక్షల 5జీ బేస్ స్టేషన్లను ఏర్పాటు చేసుకోగలిగామని, బ్రాడ్ బ్యాండ్ వేగంలో గతంలో భారత్ 118వ ర్యాంకులో ఉంటే, ఇప్పుడు 43వ ర్యాంకుకు చేరుకున్నామని ఆయన వెల్లడించారు. భారత్‌లో గూగుల్ తన ఫిక్సెల్ ఫోన్లను తయారు చేయనున్నట్లు ప్రకటించిందని, శాంసంగ్ ఫోల్ 5, యాపిల్ ఫోన్ 15 ఇప్పటికే దేశంలో తయారవుతున్నాయని తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా మేడిన్ ఇండియా ఫోన్లు ఉపయోగిస్తున్నాయని అన్నారు.

## రామ మందిరం సిద్ధం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 : అయోధ్యలో రామ మందిరం త్వరలో సిద్ధమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. ఆలయ నిర్మాణంలో హిందూ ఆధ్యాత్మిక నాయకుడు జగద్గురు రాంభద్రాచార్యుల సహకారాన్ని కొనియాడారు. మధ్యప్రదేశ్లోని చిత్రకూట్‌లోని జగద్గురు రాంభద్రాచార్య తులసి పీఠంలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, మన పురోగతి, గుర్తింపు కూడా అని అన్నారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన వేడుకకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం తనకు ఇచ్చిన ఆహ్వానాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. జగద్గురు రాంభద్రాచార్యుల జ్ఞానాన్ని ప్రశంసిస్తూ.. ఈ స్థాయి జ్ఞానం ఎప్పుడూ వ్యక్తిగతమైనది కాదు, ఈ జ్ఞానం జాతీయ సంపద అని ప్రధాని అన్నారు. తొమ్మిది మంది ముఖ్య రాయబారులలో ఒకరిగా స్వచ్ఛ భారత్ మిషన్లో ఆయన చేసిన కృషిని కూడా ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగద్గురు రాంభద్రాచార్యులు రచించిన 'అష్టాధ్యాయి భాష్య', 'రామానందాచార్య చరితం', 'భగవాన్ శ్రీ కృష్ణకి రాష్ట్రలీల' అనే మూడు పుస్తకాలను ఆయన విడుదల చేశారు. పరిశుభ్రత, ఆరోగ్యం, క్లీన్ గంగ వంటి జాతీయ లక్ష్యాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని ప్రధాని మోడీ అన్నారు. సంస్కృత భాష గురించి మాట్లాడుతూ, వెయ్యి సంవత్సరాల బానిసత్వ యుగంలో భారతదేశ సంస్కృతి, వారసత్వాన్ని నిర్మూలించడానికి ప్రయత్నాలు జరిగాయన్నారు. కొందరు వ్యక్తులు ముందుకు తీసుకెళ్లిన బానిస మనస్తత్వం వల్ల సంస్కృతం పట్ల శత్రుత్వ భావన ఏర్పడింది సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, ఇది మన పురోగతి, గుర్తింపు భాష కూడా అని ఆయన తన ప్రభుత్వాన్ని ఎత్తిచూపారు. దేశంలో సంస్కృతాన్ని ప్రోత్సహించేందుకు గత తొమ్మిదేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. చిత్రకూట్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుందని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. తులసి పీఠ్.. చిత్రకూట్లోని ఒక ముఖ్యమైన మత సామాజిక సేవా సంస్థ 1987లో జగద్గురు రామభద్రాచార్యచే స్థాపించబడింది. హిందూ మత సాహిత్యం ప్రముఖ ప్రచురణకర్తలలో ఒకటి. అంతకుముందు రోజు చిత్రకూట్‌కు చేరుకున్న తర్వాత, ప్రధాని మోడీ ప్రసిద్ధ రఘుబీర్ ఆలయంలో ప్రార్థనలు చేశారు. పారిశ్రామికవేత్త దివంగత అరవింద్ భాయ్ మఫత్లాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 : తెలంగాణ ఎన్నికలు సమీపించే కొద్ది రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. మాజీ ఎమ్మెల్యేలు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు సంతోష్ కుమార్, నేతి విద్యాసాగర్, ఆకుల లలిత, కపిలవాయి దిలీప్ కుమార్, మోత్కుపల్లి నర్సింహులు, నీలం మధు ముదిరాజ్.. ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి మల్లిఖార్జున ఖర్గే.. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పటాన్‌చెరు నుంచి బీఆర్‌ఎస్ తరపున టికెట్ ఆశించిన నీలం మధు.. అది దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే బీఆర్‌ఎస్‌కు షాకిస్తూ కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు.

అధికారికంగా కాంగ్రెస్‌లో చేరిన తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌ను గద్దె దింపేందుకే కాంగ్రెస్‌లో చేరానన్నారు. పదవులు తనకు ముఖ్యం కాదని.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందన్నారు. కుటుంబ పాలనను అంతం చేస్తా. కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు గెలవబోతోంది అని రాజగోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కాగా, తెలంగాణ మలివిడత అభ్యర్థుల జాబితా ప్రకటన నేపథ్యంగా సాగిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశం ముగిసింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన శుక్రవారం ఉదయం గంటన్నర పాటు సమావేశమైన సీఈసీ 53 స్థానాల అభ్యర్థుల జాబితాకు ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది. ఏ క్షణమైనా తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల రెండో జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది.

# ఆలోచించి ఓటెయ్యాలి



(మొదటిపేజీ తరువాయి)

ప్రజల బాగు కోసం.. కులం, మతం లేకుండా సర్వజనుల సంక్షేమం కోసం ఎవరు పని చేశారో వారిని గెలిపిస్తేనే ప్రజలు గెలుస్తరు తప్పా.. డబ్బు కట్టల అహంకారంతో వచ్చేవాళ్లకు, పిచ్చి రాజకీయాలతో వచ్చేవాళ్లకో.. మాటలు మార్చేవారికో.. పూటపూటకో పార్టీలు మారేవారికి అవకాశం ఇస్తే.. వాళ్లు గెలుస్తురు తప్పా ప్రజలు ఓడిపోతారన్నారు. ఎన్నికల్లో క్వాలిటీ రావాలి. ప్రజాస్వామ్యంలో నీతి, నిజాయితీకి పట్టంకట్టే పరిస్థితి రావాలి. అప్పుడు ప్రజలకు వాస్తవమైన సేవ, లాభం జరుగుతుందన్నారు. తెలంగాణలో పెన్షన్లు గతంలో 200రూపాయలు ఉండేది. మనం మొదట వెయ్యి, తర్వాత రూ.2వేలు చేసుకున్నాం. మొన్న ప్రకటించుకున్నాం. ఈ దఫా గెలిపించిన తర్వాత రూ.3వేలకు పెంచు కొని.. రూ.5వేలకు ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల కోసం అగాధం జగన్నాథం హామీలు ఇవ్వడం లేదని, తెలంగాణ సంపద పెరిగితే ఆర్థికంగా బలోపేతం అయితే అదిప్రజలకే పంచాలనే విధానంతో ముందుకెళ్తున్నామన్నారు.

**రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం...**

రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే కేసీఆర్. అంతకు ముందు రైతులను పట్టించుకున్నోడు లేడు. రైతు సచ్చినా.. బతికినా అవస్థలను పట్టించుకున్న వారు లేరని కేసీఆర్ విమర్శించారు. కో ఆపరేటివ్ లోన్ కట్టలేదనో.. ఇంకో లోన్ కట్టలేదనో.. దర్వాజలు తీసుకుపోయారు తప్పా.. రైతులకు ఏ ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. ఇవాళ రైతు సంక్షేమం కోసం పట్టుదలతో నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

**పొంగులేటిపై ధ్వజం**

ఈ జిల్లాలో ఒకరిద్దరు ఇద్దరు బహురూపుల నాయకులు ఉన్నారు. వాళ్లకు డబ్బు అహంకారం ఉంది. డబ్బుతో మేం ఎవరినైనా కొనుగోలు చేయగలం. ఏదైనా చేయగలం అని అహంకారంతో మాట్లాడుతున్నారు. ఆ నాయకులు ఎవరు? పాలేరులో నిలబడాలని ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ వాకిలి కూడా తొక్కనివ్వమని మాట్లాడుతున్నారు. మీరందరు అనుకుంటే దుమ్ములెవ్వదా? అంటూ మాజీ ఎంపీ పొంగులేటి పేరెత్తకుండానే విమర్శలు గుప్పించారు. నాలుగు పైరవీలు, కాంట్రాక్టులతో సంపాదించి.. డబ్బు మదంతో ప్రజలనే కొంటం.. ప్రజాస్వామ్యానే కొంటం అనే అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నారు. ఇది రాజకీయమా? దీన్ని రాజకీయం అనుకోవచ్చునా? ఇవాళ కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి.. మీ ఓట్లు తీసుకొని ఏమారిస్తే.. అదే చేయిపెట్టి కడుపులోని పేగులు లాగుతరు. ఆ మాట మరిచిపోతే దెబ్బతింటాం.. ఎటుకాకుండా పోతాం జాగ్రత్త అని పేర్కొన్నారు.

**ఓడిపోయి మూలన కూచుంటే...**

2014 ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోయి మూలన కూర్చుకంటే పిలిచి మంత్రిపదవి ఇచ్చిన. ఎంఎల్‌సి చేసిన. పాలేరు ఉప ఎన్నికల్లో గెలిపించాం. ఐదేండ్లు జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే పార్టీకి తుమ్మల చేసింది సున్న. ఖమ్మం జిల్లాలో కూడా ఒక్క సీటు రాకుండా చేశారంటూ విమర్శించారు. ఎవరు ఎవరికి ద్రోహం చేశారో, నష్టం చేశారో ఆలోచించండి. తుమ్మలకు బిఆర్‌ఎస్ అన్యాయం చేసిందా, లేక బిఆర్‌ఎస్‌కు తుమ్మల అన్యాయం చేశారా న్యాయం చెప్పాల్సింది మీరే. ఈ చరిత్ర అంతా మీ కండ్ల ముందు జరిగి ఉంది. ఇవన్నీ మరిచిపోలేం. ఇవాళ నోరు ఉందని అడ్డగోలుగా మాట్లాడితే రాజకీయం కాదు. అరాచకాలన్ని తిప్పికొట్టాలి అని పిలుపునిచ్చారు.

**కందాళను గెలిపిస్తే దళితబంధు ఇస్తాం...**

పాలేరులో బిఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని అమలు చేసే బాధ్యత నాది అని కేసీఆర్ హామీ ఇచ్చారు. హుజురాబాద్‌లో ఎలాఅమలు చేశామో పాలేరులోనూ అలాగే చేస్తామన్నారు. బిఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలన్నీ అమలు చేస్తామన్నారు. రేషన్ కార్డులబ్దిదారులకు సన్నం బియ్యం అందిస్తామన్నారు. ప్రజలు ఆలోచించి పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ సభలో తొలుత కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాలేరులో ఓటు అడిగే అర్హత తనకే ఉందన్నారు. ఈ సభలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, పలువురు ఎంఎల్‌ఏలు పాల్గొన్నారు. కేసీఆర్ తన ప్రసంగంలో వైరా ఎంఎల్‌ఏ రాములు నాయక్ పేరు ప్రస్తావించకపోవడం గమనార్హం.

## రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలి

మహబూబాబాద్, అక్టోబర్ 27 (మనం ప్రతినిధి): రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎంతోమంది నాయకులు పోరాటాలు చేశారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం కోసం మీరందరూ కూడా అద్భుతంగా ఉద్యమం చేశారన్నారు. మనందరం కలిసి పోరాటం చేసాం. కాంగ్రెస్ ఎన్ని సార్లు మోసం చేసినా పట్టు వదలకుండా పోరాడితే తెలంగాణ వచ్చిందన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలను, ఇతర విద్యా సంస్థలన్నీ ప్రారంభం చేసుకున్నామన్నారు. ఇది ఒక గిరిజన ప్రాంతం కాబట్టి ఇక్కడ కలెక్టర్ ఉండాలి, ఇక్కడ ఎస్పి ఉండాలని కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. యన్నవరం కాలువ చూస్తుంటే ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఎన్నికలలో ప్రజలు గెలవాలన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ రైతుబంధు వద్దంటుందన్నారు. భారతదేశంలో ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటలు లేదని, తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రమంతా పాడిపంటలతో సస్యశ్యామలంగా వర్ధిల్లుతుందన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు నిధులు ఇవ్వడంతో మున్సిపల్ చైర్మన్ పనుల నిర్మాణాలు చేపట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. మూడోసారి మహబూబాబాద్ ఎమ్మెల్యేగా బానోత్ శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహబూబాబాద్‌కు పరిశ్రమలు తీసుకురావాలని శంకర్‌నాయక్ కోరారని, అవి తప్పకుండా నిర్వహించుకుందామన్నారు. ఇండస్ట్రియల్ హబ్‌గా మానుకోటను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు, టిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓపీఎస్‌ను ఏ ప్రభుత్వం ఆపదు

జైపూర్, అక్టోబర్ 27 : రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఐదు హామీలను ప్రకటించారు. ఇందులో మొదటి సంవత్సరం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఉచిత ల్యాప్టాప్లు, టాబ్లెట్లు, చట్టం ద్వారా పాత పెన్షన్ స్కీమ్ అమలు, ఏదైనా సమయంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే నష్టాలకు రూ.15 లక్షల బీమా కవర్ వంటి హామీలు ఉన్నాయి. రాజస్థాన్ అసెంబ్లీలోని మొత్తం 200 స్థానాలకు నవంబర్ 25న పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ జైపూర్‌లో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ.. రాష్ట్ర ప్రజలకు ఐదు హామీలను ప్రకటించారు. నవంబర్ 25 ఎన్నికల్లో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం ప్రతిపాదించిన హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆవు పేడను కిలో రూ.2 చొప్పున కొనుగోలు చేస్తుందని తెలిపారు. నిన్న నేను ఐదు హామీలను ప్రకటించాలని సూచించాను. చర్చించిన తర్వాత హామీలు ఇవ్వాలి. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే పాత పెన్షన్ స్కీమ్‌ను నిర్ధారించడానికి మేము చట్టం చేస్తాము, తద్వారా భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఓపీఎస్‌ను ఆపదు అని అశోక్ గెహ్లాట్ చెప్పారు.

తమ ప్రభుత్వం 1 కోటి మంది మహిళలకు మూడేళ్ల పాటు కాంప్లిమెంటరీ ఇంటర్నెట్ సర్వీస్తో కూడిన స్మార్ట్‌ఫోన్లను కూడా అందజేస్తుందని అశోక్ గెహ్లాట్ తెలిపారు. అశోక్ గెహ్లాట్ ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మీడియం విద్య హామీని ప్రకటించారు. 1.05 కోట్ల కుటుంబాలకు రూ.500 చొప్పున వంట గ్యాస్ సిలిండర్లు, కుటుంబానికి చెందిన మహిళకు వాయిదాల పద్ధతిలో రూ.10,000 వార్షిక గౌరవ వేతనంతో సహా రెండు హామీలు అదనంగా ఉన్నాయి. బుధవారం జుంజునులో ప్రియాంక గాంధీ వాద్రా బహిరంగ ర్యాలీలో అశోక్ గెహ్లాట్ ఈ రెండు పథకాలను ఇప్పటికే ప్రకటించారు. రైతుల రుణాలను మాఫీ చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని సకాలంలో నెరవేర్చామని రాజస్థాన్ ముఖ్యమంత్రి అన్నారు. 'మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి' అని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. గత సారి రాహుల్ గాంధీ ఏడు రోజుల్లో (రైతుల) రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని సకాలంలో నెరవేర్చారని ఆయన విలేకరుల సమావేశంలో అన్నారు.

అయితే, రాజస్థాన్ కాంగ్రెస్ చీఫ్ గోవింద్ సింగ్ దోతస్రాపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడుల గురించి మాట్లాడుతూ, ఆయన కేంద్రానికి వ్యతిరేకంగా చాలా గట్టిగా మాట్లాడుతున్నందున దోతస్రాను ఏజెన్సీ లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. దేశంలో కుక్కల కంటే ఎక్కువగా ఈడీ తిరుగుతోందని ఆయన అన్నారు. ఇంతకంటే పెద్ద దౌర్భాగ్యం ఏముంటుందన్నారు అశోక్ గెహ్లాట్.

## పీఓకేలో ప్రజల్ని పాకిస్తాన్ జంతువుల్లా చూస్తోంది

యూకే, అక్టోబర్ 27 : జమ్ము కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్‌కు సంబంధమే లేదని, పాక్ చట్టబద్ధమైన పార్టీనే కాదని పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)కి చెందిన రాజకీయ కార్యకర్త, ప్రొఫెసర్ సజ్జాద్ రజా అన్నారు. బ్రిటన్ పార్లమెంట్‌లో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పీఓకేలో ప్రజల్ని పాకిస్తాన్ జంతువుల్లా చూస్తోందని, జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సౌకర్యాలను పొందే హక్కు ఉందని ఆయన అన్నారు. కొంతమంది బ్రిటీష్ ఎంపీలతో సహా పలువురు వక్తలు ఆర్టికల్ 370 తర్వాత కాశ్మీరీ పండిట్ల పోరాటాలు, జమ్మూ కాశ్మీర్ పురోగతిపై చర్చించారు. 1947 అక్టోబర్ 26న జమ్మూ కాశ్మీర్ భారత్ లో చేరి 76 ఏళ్లు అయిన సందర్భంగా జమ్మూ కాశ్మీర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని జరిపారు. జమ్మూ కాశ్మీర్ పై పాకిస్తాన్ కి హక్కు లేదని సజ్జద్ రజా స్పష్టం చేశారు. రజా పీఓకేలో నేషన్ ఈక్వాలిటీ పార్టీకి చెందిన వారు. జమ్మూ కాశ్మీర్ వివాదంలో రెండు పార్టీలు మాత్రమే ఉన్నాయని, ఒకటి భారత్ కాగా.. రెండోడి జమ్మూ కాశ్మీర్ అని ఆయన అన్నారు. 1947లో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన తప్పులకు పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్(పీఓజేకే)లో ప్రజలు ఇప్పటికి ఇబ్బందులు పడుతున్నారని, ఎలాంటి హక్కులు లేకుండా బతకాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సజ్జద్ రజా మాట్లాడుతూ.. నేను నా చేతిలో తుపాకీలతో ఈ గదిలోకి ప్రవేశిస్తే నన్ను తరిమేయాలని భావిస్తారు, చట్టబద్ధ పార్టీగా గుర్తిస్తారా..? అంటూ పాకిస్తాన్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. మన ప్రాథమిక హక్కుల కోసం పాకిస్తాన్‌ను ఎదురించాలి, మనల్ని జంతు వులుగా చూడకూడదని, మనం కూడా మనుషులమే అని, శాంతి యుతంగా జీవించడానికి, ఆధునిక సౌకర్యాలను ఆస్వాదించడానిక మాకు అన్ని హక్కులు ఉన్నాయని, జమ్మూ కాశ్మీర్ ,లడఖ్ లోని ప్రజలు జీవితాన్ని ఆనందిస్తున్నారని సజ్జద్ రజా అన్నారు. భారత్ -పాక్ విభజన సమయంలో హిందువులు, సిక్కులపై జరిగిన దురాగ తాలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని బ్రిటిష్ ఎంపీ బాబ్ బ్లాక్మన్ ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూ కాశ్మీర్ లోని పురోగతిని ఎంపీ థెరిసా విలియర్స్ ప్రశంసించారు. సీమాంత ఉగ్రవాదాన్ని ప్రోత్సహించొద్దని బాబ్ బ్లాక్మన్ పాకిస్తాన్ కి హితవు పలికారు. కాశ్మీరీ పండిట్ల సమస్యకు రాజకీయ సంకల్పం లేకపోవడం గురించి గౌతమ్ సేన్ మాట్లాడారు. ఓటు బ్యాంకు రాజకీయాలే ఇందుకు కారణమని ఆరోపించారు.

## అబద్దాన్ని అందంగా చెప్పేవాడే కేసీఆర్..

(మొదటిపేజీ తరువాయి)

మార్పులు తీసుకొస్తుంది అని బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కోరుట్లలో బీజేపీ గెలుపు తెలంగాణ రాజకీయాలకు ఆదర్శంగా నిలవబోతుందని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. ఈ కోరుట్ల నియోజకవర్గంలో డబ్బులు పంచకుండా భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుంది అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింత్ పేర్కొన్నారు. అబద్దాన్ని అందంగా చెప్పేవాడే కేసీఆర్.. ఈవీఎంలలో రోడ్డు రోలర్, కారు గుర్తులను గుర్తించేందుకే కంటి వెలుగు తీసుకువచ్చాడు సీఎం కేసిఆర్ అని ఆయన చురకలు అంటించారు. తెలంగాణలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, నిజామాబాద్ జిల్లాలో అన్నీ స్థానాల్లో తామే గెలుస్తున్నామని ఎమ్మెల్సీ కవితకు ఎంపీ అర్వింద్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో స్వతహాగా గెలవలేని కవిత.. ఇతరులను ఎలా గెలిపిస్తుందని ఆయన అడిగారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఓడిపోతుందని బీజేపీ ఎంపీ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కవిత, కేటీఆర్ వల్లే బీఆర్‌ఎస్ ప్రభుత్వ వ్యతిరేక పెరిగిందని ఆయన ధ్వజమెత్తారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కోరుట్లలోనూ కవిత ప్రచారం చేయాలని అప్పుడే ఇంకా ఎక్కుగా మెజార్టీతో నేను గెలుస్తాను అని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.

## కులం, మతం కాదు గుణం చూసి ఓటెయ్యండి..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమానికి భారీ సంఖ్యలో యువకులు, బీఆర్‌ఎస్ యూత్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.. అదే సోషల్ మీడియాలో సమాధానాలు చెప్పండి.. గతంలో సిరిసిల్లకు ఇప్పటి సిరిసిల్లకు తేడాను సోషల్ మీడియాలో ప్రచారం చేయండి.. సిరిసిల్ల ఒకప్పుడు ఉరిసిల్లగా ఉండే.. కానీ, ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో తెల పండి అని ఆయన అన్నారు. నేతన్న ఆత్మహత్య వద్దంటూ రాతలు సిరిసిల్ల గోడలపై ఉండేవి.. సిరిసిల్లలో ఇన్ని విద్యాసంస్థలు వస్తాయని కలలో కూడా ఎవరూ అనుకోలేదు.. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అందరు సిరిసిల్ల, గజ్వేల్‌లోనే అభివృద్ధి అంటుంటే, సిరిసిల్ల నాయకులు మాత్రం సిరిసిల్లలో అభివృద్ధి ఏం లేదని అంటున్నారు అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది అని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం.. సంక్షేమం అభివృద్ధి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాదిస్తున్నాం.. కాంగ్రెస్- బీజేపీ వాళ్ళకు మాత్రమే అభివృద్ధి కనబడటంలేదు.. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లు దండుకోవడానికే.. కుల, మతాల పేరుతో ముందుకు వస్తారని ఆయన మండిపడ్డారు. కులం, మతం కాదు గుణం చూసి ఓటెయ్యండి.. అభివృద్ధి నా కులం, సంక్షేమం నా మతం.. నేను పని చేస్తాను అనుకుంటేనే నాకు ఓటెయ్యండి.. సిరిసిల్ల చరిత్రలో మొదటి సారి 2014 సిరిసిల్ల ఎమ్మెల్యే కు మంత్రి పదవి వచ్చింది అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఇంతకష్టపడి సాదించుకుని.. ఓటుకు నోటు దొంగ ముఖ్యమంత్రి అవుతుండట, మెడమీద తల ఉన్నోడు ఎవడైనా ఇతడి చేతిలో రాష్ట్రాన్ని పెడతాడా అని ఆయన ప్రశ్నించారు. ఓటుకు నోటు దొంగ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అవుతాడని గాంధీ ఆనాడే ఊహించాడు.. కాంగ్రెస్ దిక్కులేని స్థితిలో రాష్ట్రం ఇచ్చారు.. కానీ, ఇష్టపూర్వకంగా ఇవ్వలేదు.. 55 ఏండ్లలో చేతకాలేదు కానీ, ఇప్పుడు అదిలేదు.. ఇదిలేదు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 రూపాయల డిజీల్ 100 రూపాయలు, 70 రూపాయల పెట్రోలు 110 రూపాయలు చేసినందుకు దేవుడా నరేంద్ర మోడీ.. ఎలక్షన్ అన్నపుడు ఆగం కాకుండా ఆచితూచి అడుగులు వేయండి.. విజన్ ఉన్న నాయకుడు ప్రతిపక్షంలో ఒక్కడైనా ఉన్నాడా అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

## ఒక అభ్యర్థితో బీజేపీ రెండో జాబితా విడుదల!

హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రెండో జాబితాను విడుదల చేసింది. శుక్రవారం విడుదల చేసిన జాబితాలో ఒకే ఒక్క అభ్యర్థి పేరు ఉండడం గమనార్హం. మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కుమారుడు మిథున్ కుమార్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ పేరుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కూడా ఆమోద ముద్ర వేసింది. అతి త్వరలోనే పూర్తిస్థాయి జాబితాను విడుదల చేసేందుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కసరత్తు చేస్తోంది. అక్టోబర్ 22న 52 మందితో కూడిన తొలి జాబితాను బీజేపీ విడుదల చేసిన విషయం తెలిసిందే. హుజూరాబాద్, గజ్వేల్ నుంచి ఈటల రాజేందర్ పోటీ చేస్తారని ప్రకటించింది. కరీంనగర్ నుంచి బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బరిలోకి దిగనున్నారు. తొలి జాబితాలో 12 మంది మహిళలకు అవకాశం ఇచ్చిన బీజేపీ.. ముగ్గురు ఎంపీలను బరిలోకి దింపింది. బీసీలు-16, ఎస్సీలు-8, ఎస్టీలు-6, ఓసీలు-10 మందికి స్థానాలు కేటాయించింది.

**రెండో జాబితా: మహబూబ్‌నగర్ - ఏపీ మిథున్ రెడ్డి**

## సెకండ్ లిస్ట్ రిలీజ్

(మొదటిపేజీ తరువాయి)

జాబితాను కాంగ్రెస్ ఎట్టకేలకు రిలీజ్ చేసింది.

**కాంగ్రెస్ రెండో జాబితా ఇదే..**

ఆసిఫాబాద్- అజ్మీరా శ్యామ్
ఖానాపూర్- వేడ్మ బోజ్జు
ఆదిలాబాద్- కండి శ్రీనివాస్ రెడ్డి
బోథ్- వెన్నెల అశోక్
ముథోల్- బోస్లే నారాయణ్‌రావు పాటిల్
ఎల్బీనగర్- మధుయాష్కీ గౌడ్
దుబ్బాక- చెరుకు శ్రీనివాస్‌రెడ్డి
కూకట్పల్లి-బండి రమేష్
ఇబ్రహీంపట్నం- మల్‌రెడ్డి రంగారెడ్డి
ఖైరతాబాద్- విజయారెడ్డి
వరంగల్ ఈస్ట్-కొండా సురేఖ
చొప్పదండి-మేడిపల్లి సత్యం
హుజురాబాద్- ఒడితల ప్రణవ్
యెల్లారెడ్డి- మదన్మోహన్‌రావు
నిజామాబాద్ రూరల్- రెకులపల్లి భూపతిరెడ్డి
కోరట్ల- జువ్వాడి నర్సింగరావు
చొప్పదండి-మేడిపల్లి సత్యం
హుస్నాబాద్- పొన్నం ప్రభాకర్
సిద్ధిపేట- పూజల హరికృష్ణ
నర్సాపూర్-ఆవుల రాజి రెడ్డి
దేవరకంద్ర-జి మధుసూదన్‌రెడ్డి
వనపర్తి-జి. చిన్నారెడ్డి
జనగాం- కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
మహబూబాబాద్-మురళీనాయక్
వర్ధన్నపేట-కేఆర్ నాగరాజు
పినపాక- పాయం వెంకటేశ్వర్లు
ఖమ్మం-తుమ్మల నాగేశ్వరరావు
పాలేరు-పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
వరంగల్ వెస్ట్-నాయిని రాజేందర్ రెడ్డి
పాలకుర్తి-యశశ్విని మామిడాల
భువనగిరి-కుంభం అనిల్ కుమార్‌రెడ్డి
మునుగోడు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
దేవరకొండ-నేనావత్ బాలు నాయక్
అంబర్‌పేట- రోహిన్ రెడ్డి
జూబ్లీహిల్స్- మహ్మద్ అజహరుద్దీన్
సికింద్రాబాద్ కంటోన్మెంట్-డా.జీ.వీ వెన్నెల
తాండూర్- బుయ్యాని మనోహర్‌రెడ్డి
సిర్పూర్- రావి శ్రీనివాస్

**సామాజిక వర్గాల వారీగా కాంగ్రెస్ టికెట్ల జాబితా..**

ఇప్పటి వరకు 100 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రకటన జరిగింది.

రెడ్డిలకు 38 స్థానాలు
బీసీలకు 20 స్థానాలు.
వెలమలకు 9 స్థానాలు.
కమ్మలకు 3 స్థానాలు.
బ్రాహ్మణులకు 3 స్థానాలు.
మైనారిటీలకు 4 స్థానాలు
ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలు: 31

## రామగుండంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు

• రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్



గోదావరిఖని, అక్టోబర్ 27, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గం గత ఐదు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని సీతానగర్లోని కూరగాయల మార్కెట్లో మక్కాన్సింగ్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అందుకు మార్కెట్లో ఉన్న సమస్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ఎమ్మెల్యే తన స్వలాభం కోసం పనిచేస్తూ ప్రజలను విస్మరించాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఆరు పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులు తమ మద్దతును మక్కాన్‌సింగ్ కు ప్రకటించారు.

## బడుగు బలహీన వర్గాల కోసమే ధర్మ సమాజ్ పార్టీ



హుజురాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడటానికి ధర్మసమాజ్ పార్టీ ఏర్పడిందని ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిలువేరు రాకేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ 119 నియోజకవర్గాల్లో పోటీ చేయబోతుందని అందులో భాగంగానే తనపై నమ్మకం ఉంచి హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారద న్ మహారాజ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నుంచి పోటీ చేసి అందరి ఆశీస్సులతో గెలుపొంది హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు అన్ని రకాలుగా సేవలందిస్తానని ఆయన అన్నారు. ఈసారి ధర్మసమాజ్ పార్టీ గుర్తు అయిన టార్చ్ లైట్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నవంబర్ మొదటి వారంలో తమ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని, మేనిఫెస్టోలో ఉచిత విద్య వైద్యంతో పాటు పేద బడుగు బలహీన వర్గాల కోసమే పూర్తిస్థాయిలో మేనిఫెస్టో ఉంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీకాంత్, నాయకులు రాకేష్, గట్టు మల్లు, రాజు, సది, అశోక్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ప్రత్యేక పూజలు



మెట్ పల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్)ఎంపీ ధర్మపురి అరవింద్ కోరుట్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట్ట మొదటిసారిగా నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముందుగా మెట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను కలవడానికి వచ్చిన మెట్ పల్లి పట్టణ గ్రామీణ రైతులతో మాట్లాడారు. అనంతరం కోరుట్ల పట్టణంలో జరిగే కార్యక్రమానికి బయల్దేరారు. తనను కోరుట్ల నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా బీజేపీ పార్టీ ఆదేశించిందని తన అమ్మమ్మ ఊరు కోరుట్ల ఇక్కడి నుంచి పోటీ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటారని, అన్ని విధాల సహకరిస్తారని, వారికి తాను సేవ చేయాలనే ఉద్దేశంతో తమముందుకు వచ్చానని అన్నారు. తమ సహకారంతో రెండు పట్టణాలు నియోజకవర్గ మండలాలు పూర్తిస్థాయిగా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా నియోజకవర్గ రైతులకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, నాయకులు సురభి నవీన్ రావు, జేఎన్ వెంకట సునీత, గుంటుక సదాశివ్, నవీన్, మర్రి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన కౌన్సిలర్ భాగ్యలక్ష్మి



పెద్దపల్లి,అక్టోబర్ 27, (మనం ప్రతినిధి): బీఎస్పీలో పెద్దపల్లి బీఎస్పీ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి పెద్దపల్లి దాసరి ఉష ఆధ్వర్యంలో బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా. ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బొంకూరి సురేందర్ (సన్ని) వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అక్రమ కేసులు, దాడులు, వార్డులకు వచ్చే నిధులలో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టడానికే బీఎస్పీలో చేరారని తెలిపారు. పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష ఎమ్మెల్యేగా భారీ మోజార్టీతో గెలిపించుకుంటామని ధీమ వ్యక్తం చేశారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

• ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందిగా నమోదు చేయాలి

• అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

• ప్రతి రాజకీయ పార్టీ సభలు, ర్యాలీలను క్షుణ్ణంలా పరిశీలించాలి

• ప్రతి ఒక వ్యయాన్ని నమోదు చేయాలి

• సంబంధిత అధికారులతో సమావేశం

• కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్





పెద్దపల్లి, అక్టోబర్ 27, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిణి సి.శ్రీమాలతో కలిసి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలన బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేరకు నియోజకవర్గంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈబృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించా ల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను నగదు, మద్యం, పంపిణీను గుర్తించడం, రిపోర్టు చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. ప్రస్తుతం పంట దిగుబడి వచ్చే సమయం వస్తున్నందున రైతులు పంట డబ్బులు తీసుకునే అవకాశం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా రైతులు రసీదు దగ్గర ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిణి సి.శ్రీమాల మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగే ప్రతి రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు, బోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డు చేయాలని అన్నారు. అక్రమ,నగదు, మద్యం,పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఈసమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, మాస్టర్ ట్రైనర్ రాంమోహన్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ టీం, అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్‌లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాముడు తిరిగిన నేల నుంచి రావణున్ని తరిమి కొట్టండి

• బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి



గోదావరిఖని, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాముడు తిరిగిన నేల నుండి రావణాసురున్ని తరిమికొట్టాలని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శుక్రవారం గోదావరిఖని సప్తగిరి కాలనీలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో కొంత మంది నాయకులు అవినీతిని లీగల్‌గా మార్చుకొని కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశానికి, రాష్ట్రానికి సమర్ధవంతమైన పాలన అందిస్తామన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో ఎంతో మంది యువకులను ఈ ప్రాంత నాయకులు మోసం చేశారని, వారిని ప్రజలు నిలదీసే పరిస్థితులు వచ్చాయన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తారని నరేంద్ర మోడీపై అధికార పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీటిని కూడా అందించలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రామగుండం ఆడబిడ్డగా,మహిళా అభ్యర్థిగా,బిజెపి నాయకత్వాన్ని బలపరిచి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో నరేంద్ర మోడీ సమర్ధవంతమైన పాలన అందిస్తూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత మహిళలకు, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. వరదలతో సప్తగిరి కాలనీ మునిగిన సమయంలో కనీసం ప్రజలను ఆదుకోవడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు.తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని రామగుండం నియోజకవర్గం ప్రజలను కోరారు.అనంతరం నాయకులు ఇప్ప లత,నరసింహులు ఆధ్వర్యంలో పలువురు మహిళలు బిజెపి పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో సుమలత, రమ, రేణుక, స్వప్న, పుష్ప, కొమురమ్మ, మంజుల, శ్రీలత, నిరోష, కమల, కనకవ్వ, రజిత, లక్ష్మి, కమల, జ్యోతి, భవాని, పద్మ, రాధమ్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటా

• మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని,అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ గా బరిలో ఉంటానని మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం గోదావరిఖని శివాజీ నగర్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుత నియోజక వర్గంలో చాలా మంది తన సహకారం, నాయకత్వం కోరుకుంటున్నార న్నారు. ఎవరు ఎంత డబ్బు ఖర్చు చేసినా, చేసిన పనులను ప్రజలు మర్చిపోరని తెలిపారు. విద్యావంతుడిగా, అనుభవం ఉన్న నాయకుడిగా, సమర్ధవంతమైన నిజాయితీ పాలనను అందిస్తాననే నమ్మకం తనపై ప్రజలకుందని, అందరి ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జాలి రాజమణి, నాయకులు పిడుగు కృష్ణ, మంచి కట్ల బిక్షపతి, వడ్లూరి రవి, మామిడాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి వాలీ బాల్ పోటీల విజేత ఆర్జీ-1,ఆర్జీ-2 జట్టు




రామగిరి,అక్టోబర్ 27, మనం న్యూస్: కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వి కే.శ్రీనివాస్ అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ-3 అండ్ ఏపీఏ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కంపెనీ స్థాయి వాలీ బాల్ పోటీల ముగింపు మరియు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణమునందు నిర్వహించడం జరిగినది. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వికే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. గౌరవ అతిథులుగా ఆర్జీ-3 జీఎం ఎన్,సుధాకరరావు,ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 6 రీజియన్ల జట్లు(బెల్లంపల్లి/మందమర్రి)కాల్వశ్రీరాంపూర్) ఆర్జీ-1 అండ్ 2)ఆర్జీ-2/ భూపాలపల్లి)(మణుగూరు/ ఇల్లందు)(కార్పొరేట్/కొత్తగూడెం ఏరియా) క్రీడాకారులు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఫైనల్స్‌లో ఆర్జీ-1 అండ్ 2,బెల్లంపల్లి/మందిమర్రి జట్లు తలపడగా ఆర్జీ-1 అండ్ 2 విజేత నిలిచినది.రన్నర్స్‌గా బెల్లంపల్లి/మందమర్రి జట్టు నిలిచినదని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని డైరెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా3 ఉద్యోగుల కోసం క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తు క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. మన సింగరేణి సంస్థలో మంచి నైపుణ్యము గల క్రీడకారులు ఉన్నారని,ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడాకారుడు ఇంకా నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. కోల్ ఇండియా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం డి.బైద్య, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్‌రెడ్డి,డివైపిఎం గుర్రం శ్రీహరి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్శ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ బూసీ వెంకటేశ్వర్లులతో పాటు ఇతర అధికారులు,స్పోర్ట్స్ సూపర్వైజర్‌లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారాలు పాల్గొన్నారు.

## మాజీ డివైడిజిని సన్మానించిన ఏపీఏ జీఎం



రామగిరి, అక్టోబర్ 27, మనం న్యూస్ : డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎస్.కె.దాస్ శుక్రవారం అడ్రియాల లాంగ్వాల్ గనిని సందర్శించారు. వారిని ఊపిఏ జీఎం కె.వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి,స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అడ్రియాల లాంగ్వాజ్ గని సంబంధించిన వివరాలను,భవిష్యత్తు ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకుని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వరరావు,ఏజీఎం ఎం.శ్రీనివాస్, ఎస్ఓయం ఎం.తిరుపతిలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సృజన్ కుమార్




సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వాలీబాల్ అకాడమీ క్రీడాకారుడు సృజన్ కుమార్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. 67వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాల్లో తెలంగాణ వాలీబాల్ జట్టు తరపున పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్‌లో ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాస్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్, సృజన్ కుమార్‌తో పాటు అకాడమీ కోచ్‌లు సంపత్ కుమార్, జగన్ మోహన్‌లను అభినందించారు.

## హోరెత్తుతోన్న ప్రచారం

• పోటాపోటీ ప్రచారం సాగిస్తోన్న అభ్యర్థులు



శంకరపట్నం, అక్టోబర్ 27, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న కొద్దీ ప్రధాన పార్టీల ప్రచార సరళి హోరెత్తుతోంది. మానకొండూరు నియోజకవర్గ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచార సరళిని పోటాపోటీగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ, సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ప్రచార కార్యక్రమాల ను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దుర్గపు తిరుపతి, చందుతో పాటు ఇతర నాయకులు పాల్గొనగా, బిజెపి తరపున మండల పార్టీ అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకటరెడ్డి, నాయకులు దొంగల రాములు పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు. అదే విధంగా బిఆర్‌ఎస్ పార్టీ తరపున జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, పార్టీ నాయకులు కీసర సంపత్, బుద్ధార్థి సంపత్, కోడూరి వీరస్వామి పార్టీ నాయకులు పాల్గొని ప్రచారం సాగించారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

వీణవంక, అక్టోబర్ 27, (మనం న్యూస్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి కనీస మద్దతు ధర రూ. 2200లు అందేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారులను మండలంలోని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానందున రైతులు కనీస మద్దతు ధరకు నోచుకోక తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మండలంలో దాదాపు 90శాతం పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని ఎన్నికల సంఘం వారు జోక్యం చేసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలనికోరారు.

# నువ్వా.. నేనా...‘సై’

- వేములవాడ బిజెపి అభ్యర్థిత్వంపై సర్వత్రా ఉత్కంఠ
- తుల ఉమకు అధిష్ఠానం ఆశీర్వాదాలు
- తనయుడు వికాస్ రావు కోసం సాగర్‌జీ విశ్వ ప్రయత్నాలు
- వారసత్వ రాజకీయాలను సహించేది లేదన్న ప్రధాని మోడీ




వేములవాడ, అక్టోబర్ 27 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మరో నెల రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనూహ్యమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈసారి అధికారమే ప్రధాన లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా అభ్యర్థుల విషయంలో ప్రజాభిప్రాయం మేరకే గెలిచే నాయకులకు టికెట్లు కేటాయిస్తూ గట్టి పోటీ ఇవ్వడానికి అన్నివిధాలుగా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నుండి 119 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జెట్ స్పీడ్‌తో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి కూడా తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని కొండంత ధీమాను వ్యక్తం చేస్తున్నారు.ప్రతి పక్షాల వ్యూహాలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తమ పార్టీలోని నాయకులను సమన్వయ పరుస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం మొదటి జాబితాలో 55 మంది బలమైన ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి బిఅర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధనాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపు తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు. వీరితో పాటుగా బీజేపీ కూడా తమ పార్టీ నుండి 52 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించుకొని కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇదిలా ఉంటే రాష్ట్రంలోని కొన్ని ప్రధాన నియోజకవర్గాలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకుండా పార్టీని నమ్ముకుని పని చేస్తున్న నాయకులు,కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు.ఇందులో ప్రధానంగా వేములవాడ నియోజకవర్గం ఒకటని చెప్పవచ్చు.ఇక్కడ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్,బిఅర్ఎస్ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మి నరసింహ రావు లు పోటీ చేస్తుండగా బీజేపి పార్టీ నుండి మాత్రం ఇప్పటికీ వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. ఎంతో ఉత్కంట రేపుతున్న ఈ సీటుపై ఢిల్లీ వేదికగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఇక్కడి నుండి బీజేపి జాతీయ నేత,మాజీ గవర్నర్ చెన్నమనేని విద్య సాగర్ రావు కుమారుడు వికాస్ రావు టికెట్ ఆశిస్తున్నారు. తనయుడి టికెట్ కోసం సాగర్జీ ఢిల్లీ పెద్దలతో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.మరోవైపు బీజేపి సీనియర్ నాయకురాలు,మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా తననే అధిష్టానం ఆశీర్వాదాలు ఉన్నాయని, తప్పకుండా టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఆశయాలతో బిజెపిలో చేరిన ఉమక్క నియోజవర్గంలో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారు.బీసీ లకు న్యాయం చేయాలనేది బిజెపి ప్రదాన అజెండా కాబట్టి కచ్చితంగా తుల ఉమాకే వేములవాడ ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతుంది.వేములవాడ నియోజకవర్గంలో చెన్నమనేని కుటుంబంపై వ్యతిరేకత, గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం, వారసత్వ రాజకీయాలు, కేవలం అధికారం కోసమే ప్రజలు వద్దకు రావడం, ప్రజా సమస్యలు ఎన్నడూ పట్టించుకోకపోవడం వంటి అంశాలు చెన్నమనేని వికాస్ రావుకు మైనస్ కానున్నాయి. ఇక బిఅర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు కేవలం ఎన్నికలకు మూడు నెలల ముందు రావడం, స్వంత పార్టీ నాయకులే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన గెలుపు కష్టతరంగా మారింది.అన్ని సర్వేల్లో ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపు ఖాయమని వస్తుండడంతో అదే సామాజిక వర్గానికి చెందిన తుల ఉమా కు బిజెపి టికెట్ కేటాయిస్తే తమ పార్టీకి లాభం చేకూరుతుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. దీనికి తోడు బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ వేములవాడ టికెట్ తుల ఉమాకే ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర నేతల వద్ద పట్టుపడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తుల ఉమకు టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఢిల్లీ పెద్దలకు ఈటెల భరోసా ఇచ్చినట్లు తెలిసింది. కేసిఆర్ కుటుంబం అవినీతి పాలనపై గుర్రుగా ఉన్న భారత ప్రధాని మోడీ సైతం తెలంగాణలో వారసత్వ రాజకీయాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చాలా సమావేశాల్లో ప్రకటించారు. తెలంగాణకు వచ్చిన ప్రతి సారి కేసిఆర్ కుటుంబంపైన విమర్శలు చేసే ప్రధాని మోడీ చెన్నమనేని వికాస్ రావు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.ఒకవేళ వేములవాడ టికెట్ తుల ఉమాకు కాకుండా చెన్నమనేని వికాస్ రావుకు కేటాయిస్తే ప్రధాని మోడీకి కేసిఆర్‌ను విమర్శించే నైతిక హక్కు కోల్పోతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే వేములవాడ బిజేపి టికెట్ వికాస్ రావు ఇవ్వాలని పట్టణంలోని కొందరు బిజెపి నాయకులు శుక్రవారం రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ తతంగమంతా భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఫామ్ హౌస్ లోనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించడం గమనార్హం. ఎది ఏమైనా కరుడు గట్టిన నేతలమని గొప్పలు చెప్పుకునే నాయకులు దొరలు ఇచ్చె ప్యాకేజీలకు అమ్ముడుపోతూ పార్టీ సిద్దాంతాల కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలు,నాయకులకు అన్యాయం చేస్తున్నారనేది జగమెరిగిన సత్యం.ఎవరెన్ని కుట్రలు పన్నినా,ఎంతకు అమ్ముడుపోయిన వేములవాడ బీజేపి టికెట్ మాత్రం బిసి బిడ్డ తుల ఉమా కు కేటాయించాలని నియోజకవర్గంలోని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## ఓపెన్ హౌస్ విద్యార్థులకు అవగాహన



వేములవాడ రూరల్, అక్టోబర్ 27, (మనం న్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై మారుతి మాట్లాడుతూ ప్రజల రక్షణ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ శాఖ విధి నిర్వహణ, వారు విధుల్లో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలు గూర్చి విద్యార్థులకు వివరించామన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్ని రకాల ఆయుధాలు వాటి పనితీరును ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. పోలీసులు వారి విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల వాహనాలన్నింటిని పరిశీలించారు. వివిధ పాఠశాలలు,కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనకు ఉంచిన ఆయుధాలను తిలకించారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏఎస్సై మల్లయ్య, సిబ్బంది వెంకటేష్, శంకర్, రాజశేఖర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27, (మనం న్యూస్): కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన పి యు బిజి యూత్ సభ్యులు, దుర్గ భవాని సంఘ సభ్యులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి సంజయ్ గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డబ్బా గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ఖర్చు కోసం 5వేల రూపాయలను విరాళంగా అందించారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన రాజన్న ఆలయ ఈవో



వేములవాడ, అక్టోబర్ 27, (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ను ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఈ వో కార్యాలయంలో క్యాలెండర్ పత్రులను ఆలయ ఉద్యోగులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ధర ఒకటి 90 రూపాయలు ఉంటుందని తెలిపారు. రాజన్న ఆశీర్వాదాలతో ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఏఈవో ప్రతాప నవీన్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, నాగుల మహేష్, గోలి శ్రీనివాస్, స్థానాచారి అ ప్పాల భీమన్నలు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల బతుకులను కాంగ్రెస్ ఆగం చేసింది

- కార్మికుల జీవితాల్లో కెసిఆర్ వెలుగులు నింపారు
- కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించండి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్




గోదావరిఖని, అక్టోబర్ 27, (మనం న్యూస్): సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేసింది, వారసత్వ ఉద్యోగాలను పోగొట్టి కార్మికుల వారసుల జీవితాలను కష్టాలు పాలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ఆరోపించారు. శుక్రవారం ఆర్జీ వన్ ఏరియా 2ఎ ఇంక్లైన్ వద్ద ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను, కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించి, కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వామన్నారు. బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటేనే సింగరేణి గనులకు, కార్మికులకు మనుగడ సాధ్యమౌతుందన్నారు.గత ప్రభుత్వం వారసత్వ ఉద్యోగాలను రద్దు చేస్తే.. తమ పిల్లల భవిష్యత్తు ఏమిటని కార్మిక వర్గం అంతా ఆందోళన చెందిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ కారుణ్య నియామకాల పేరుతో హక్కును పునరుద్ధరించడంతో 20వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు.కార్మికులను కంటికి రెప్పలాగా కపాడుతూ... వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది ముఖ్యమంత్రి కేసీఆర్ని తెలిపారు.కార్మికుల కోసం త్యాగాలు చేయని, హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు, ఉద్యమాలు చేయని, అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్నికల్లో మాయమాటలతో మీ ముందుకు వస్తున్నాయని, వాటిని చిత్తుగా ఓడించి, తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో వచ్చే నాయకులను నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ అధికారం ఇస్తే మళ్లీ ఈ ప్రాంతంలో జాఫర్ జమనా మొదలవుతుందని ప్రజలెవ్వరికి రక్షణ లేకుండా పోతుందన్నారు. సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే, కార్మిక హక్కులు సాధించబడాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తీసుకురావాలని, బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజి రెడ్డి,మాదాసు రామమూర్తి, జహిద్ పాషా, శేషగిరి, కార్పొరేటర్ ఇంజపురి పులిందర్,కో ఆప్షన్ సభ్యులు చేరుకు బుచ్చిరెడ్డి, నాయకులు మండ రమేష్,మల్లయ్య, పోలాడి శ్రీనివాస్ రావు, వడ్డెపల్లి శంకర్, వెంకటేష్, నారాయణదాసు మారుతి,చెలకలపల్లి శ్రీనివాస్, తోకల రమేష్, దాసరి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, కొడి రామకృష్ణ,బిక్కినెని నరసింహారావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు పుట్ట మధు ఆదరించండి

- కేసీఆర్ సంక్షేమ ఫలాలు అందరికీ దక్కాలి,అభివృద్ధి చేసాం,మరింత చేస్తాం
- మున్సిపల్ చైర్మన్ శైలజా



రామగిరి, అక్టోబర్ 27, మనం న్యూస్: ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎంఎల్ఏగా ఎన్నుకోవాలని మంథని మున్సిపాలిటీ చైర్మన్ పుట్ట శైలజా అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ మానిఫెస్టో పై మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్ట శైలజ పాల్గొని కేసీఆర్ పథకాలను వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమవుతున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్‌ను గెలిపించాలని ఆమే కోరారు. ప్రతి ఇంటికి ఉచిత రూ.5 లక్షల ఇన్సూరెన్స్, మహిళలకు రూ.3వేలు గౌరవ బృతి,గాస్ సిలిండర్ రూ.4వందలకు, రూ.16 వేలు రైతు బంధు పెంపు,అన్నపూర్ణ పథకం కింద సన్నబియ్యం, వికలాంగులకు రూ.6వేల పెన్షన్,ఇతరులకు రూ.5వేల పెన్షన్ ఆరోగ్య శ్రీ పరిమితి రూ.15 లక్షలకు పెంచడం,మహిళ సంఘాలకు భవన నిర్మాణం ఆమే తెలిపారు. దీనికి తోడు ఇప్పుడున్న గృహలక్ష్మి,షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి,దళిత బందు,బిసి బంధు,కేసీఆర్ కిట్టు ఇతర పథకాలు యాథావిధిగా కొనసాగుతాయని అన్నారు. ముఖ్యంగా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు,రైతులు నానా గోసపడుతున్నారని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలలో విస్తరించాయని ఆమె అన్నారు. మంథనిలో మీరు ఓటు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఎక్కడైనా కనిపిస్తున్నాడా..!మీకు అందుబాటులో ఉంటున్నాడా..! ఒక్కసారి గుర్తుచేసుకోవాలని ఆమె కోరారు. ప్రతినిత్యం ప్రజల సంక్షేమ బాగోగులలో,బాధలలో పాలుపంచుకుంటున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. మంథని నియోజకవర్గంలో ఇప్పటికి ఎంతో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారధకుమార్, మండల అధ్యక్షుడు శంఖేషి రవీందర్,వైస్ ఎంపీపీ కాపరాబోయిన శ్రీదేవి భాస్కర్, ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి,దామెర శ్రీనివాస్,మాజీ కొండగట్టు డైరెక్టర్ జక్కుల దామోదర్‌రావు,బిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్‌రావు, వార్డ్ సభ్యులు కెక్కర్ల ఉష,ప్రధాన కార్యదర్శి సందేవేన కుమార్, బర్ల శ్రీకాంత్, ముడుసు భారతి,మాజీ ఎంపీటీసీ మద్దెల ఓదేలు,ధర్మల శ్యామల, బోగే సతీష్,పానగంటి ప్రశాంత్, బాద్రాపు కృష్ణ,కొప్పుల రవీందర్‌రావు, జంగేటి కుమార్,నగునూరి శ్రీనివాస్, మండలి శంకర్, మెడగొండ తిరుపతి, మెడగొండ రవి,పబ్బ మొగిలి, గడ్డం మణి, ముక్కెర సతీష్, ముక్కెర అక్షయ్, గుమ్మడి ప్రసాద్,ఇజ్జగిరి సంపత్, బాద్రపు రంగయ్య, మెట్టు రవి, బర్ల శ్రీకాంత్, ముడుసు రమేష్, ధర్మల రాజయ్య, తుల రాయమల్లు, భీముని రమేష్, బిరుదు భూమయ్య, కలికోట వెంకటరమణ, కట్ట సంతోష్, కట్టెకొల మణి, సుందరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ వచ్చాక నిబంధనలను ఎలా ఉల్లంఘిస్తారు..?

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్

మంథని,అక్టోబర్ 27,మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రైతుబంధుకు వ్యతిరేకం కాదని,ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియమ నిబంధనలను ఎలా ఉల్లంగిస్తారని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ప్రశ్నించారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ వచ్చాయని బిఆర్ఎస్ నాయకులు రైతులు మీద మొసలి ప్రేమ చూపుతున్నారని రైతులు వడ్లు నెలల తరబడి కల్లాలలో ఉన్నప్పుడు ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకులు మాట్లాడలేదన్నారు. తాలు,తరుగు పేరుతో క్వింటాలకు 10 కిలోల చొప్పున రైతుల శ్రమని అడ్డగోలుగా దోచుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు కాదా అని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అని చెప్తూ మోసాగిస్తున్న పార్టీ కనీసం 12 గంటలు కూడా ఇవ్వలేక పోతున్నారని, కేవలం 8 గంటలకే పరిమితం చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల బాగోగులు, సమస్యలను తెలుసు కునేందుకు కిసాన్ సెల్ విభాగాన్ని



ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన పేర్కొన్నారు. రైతుల మీద నిజంగానే బిఆర్ఎస్ నాయకులకు ప్రేమ ఉంటే నవంబర్ 2 లోగా రైతులు ఖాతాల్లో రైతు బంధు జమ చేసి రైతుల పట్ల మీ చిత్తశుద్ధి నిరూపిం చుకోవాలన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రుణ మాఫీ, ఉచిత కరెంటు పథకాల పైనా ఫస్ట్ సంతకం చేసిన ఘనత కాం గ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తార న్నారు. ఈ విలేకరుల సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, కాం గ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుడుదుల వెంకన్న, జనగాం నర్సింగరావు, వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి,మంథని డివిజన్ బీసీ సెల్ అ ధ్యక్షులు మాచిడి రవితేజగౌడ్, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షు లు మంథని రాకేష్,మాజీ సర్పంచ్‌లు నాగుల రాజయ్య, రామ్ రాజశేఖర్, బీసీ సెల్ మంథని మండల అధ్యక్షులు ఆయిలి శ్రీని వాస్, ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి రాజయ్యలతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కేంద్ర బలగాల కవాతు

- పూలు చల్లి స్వాగతం పలికిన ప్రజలు



హుజురాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో హుజురాబాద్ పట్టణంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కలిసి శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా బలగాలకు హుజురాబాద్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. కవాతు నిర్వహిస్తోన్న సైనికులపై ప్రజలు పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు తొమ్మిది కంపెనీలను పంపనున్నారని అందులో ప్రస్తుతం మూడు కంపెనీలు వస్తే ఒకటి హుజురాబాద్‌కి పంపామన్నారు. రాబోయే రోజుల్లో మరో రెండు కంపెనీలను హుజురాబాద్‌కు పంపిస్తామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని దానిపట్ల తగిన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తే బైండోవర్ చేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. పూర్తి సమస్యాత్మక ప్రాంతాలకు బలగాలను మోహరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఏసీపీలు, సిఐలు ఎస్సైలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి



మల్లాపూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్): మండలంలోని మొగిలిపేట గ్రామంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 31న నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శిబిరంలో పాల్గొనే వారు సంబంధిత రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రజలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు. మల్లాపూర్ మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోట రాజరెడ్డి, సభ్యులు చిన్నారెడ్డి, తోకల రాజు, మిట్టపల్లి మహేష్, లింబన్న, రమేష్, శివప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్ లైన్స్ సెంటర్‌ను ప్రారంభించిన ఆర్‌డిఓ

- ఇట్టి సౌకర్యాన్ని ఓటర్లు వినియోగించుకోవాలి
- ఆర్‌డివో హనుమాన్ నాయక్




మంథని, అక్టోబర్ 27, మనం న్యూస్ : మంథని అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓటర్లకు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్,హెల్ప్ లైన్ నెంబర్ 8333842678ను శుక్రవారం ఆర్‌డివో హనుమ నాయక్ ప్రారంభించారు. ఇట్టి కంట్రోల్ రూమ్,హెల్ప్ లైన్ సెంటర్ పూర్తిస్థాయి సిబ్బందితో 24/7 అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. ఫిర్యాదులు, స్వీకరించి సంబంధిత అధికారులకు తగు చర్య నిమిత్తం పంపించే వి దముగా ఎన్నికలకు సంబంధించిన సమాచారము ఇచ్చే విధముగా సిబ్బందిని నియమించామని ఆర్‌డివో తెలిపారు. ఓటర్లు ఇట్టి సౌక ర్యాన్ని వినియోగంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, మంథని తహసీల్దార్ రాజయ్య,ఎన్నికల నాయబ్ తహసీల్దార్ సంతోష్ సింగ్, ఆర్‌డిఓ కార్యాలయ నాయబ్ తహసీల్దార్ మానస, సిబ్బంది, మీడియా నోడల్ అధికారి తూము రవీందర్‌లు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పాఠశాలలో పోలీసుల ఓపెన్ హౌస్



బెల్లంపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): పోలీస్ అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా కన్నెపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులో భాగంగా కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీస్ విధులు, ఎస్ఐ నరేష్ ఆయుధాల గురించి వివరించారు.

# తెలంగాణ ప్రజల తలరాత మార్చబోతున్నాం

- కాంగ్రెస్ హయాంలోనే ప్రజా సంక్షేమ పథకాలు
- విద్యా, వైద్యం, ఉపాధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
- రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో హుస్నాబాద్ ఎమ్మెల్యేకు మంత్రిపదవి
- ప్రభుత్వంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు



చిగురుమామిడి, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తెలంగాణ ప్రజల తలరాత మార్చబోతున్నామని ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గోపినాథ్ పలనీ అప్పన్, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎంఎల్ఏ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిలతో పాటు క్రిస్టోఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి క్రిస్టోఫర్ తిలక్ మాట్లాడుతూ అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని పేర్కొంటున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అరాచకాలకు చరమగీతం పాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్ ఎన్నికల నేపథ్యంలోనే ప్రజలను మభ్యపెట్టడానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కేసీఆర్, నరేంద్ర మోడీ ఈ ఇద్దరు ప్రజలను పథకాల పేరుతో ఊరిస్తున్నారని వ్యాఖ్యానించారు. రోడ్లు ప్రాజెక్టులు సాగునీటి పేరుతో దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు చేశారని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ కుటుంబమే అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ పట్టణంలోనే జరిగింది తప్ప జిల్లాల్లో అభివద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచే అధిక సీట్లలో హుస్నాబాద్ నియోజకవర్గం భారీ మెజారిటీతో గెలుస్తుందన్నారు. కెసిఆర్ సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ నుండే కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపు చూడబోతున్నామని అన్నారు. బూతు స్థాయిలో ఒక్కొక్క టీమ్ గా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాల్లో బూతులలో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల ఇంచార్జ్ ఎస్.ఎల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతీ దేవి, మండల అధ్యక్షురాలు పోలు స్వప్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు యం.డి షాబొద్దీన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు ఠాకూర్ సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణు నాయకులు పూదరి వేణు, బోయిని నరేష్, గట్టు ప్రశాంత్, వంగ కనకయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల వేతన సవరణ బకాయిలు, లాభాల వాటాలను చెల్లించాలి



మంచిర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్) : సింగరేణిలో పనిచేసి 2022-23 లో రిటైర్డ్ అయిన సింగరేణి ఉద్యోగులకు రావలసిన వేతన సవరణ బకాయిలు,లాభాల వాటాలను వెంటనే చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్, కార్యవర్గ సభ్యులు బుడిగె బీరయ్య కోరారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు ఇటీవలనే ఎన్నికల సంఘం నుండి అనుమతి తీసుకొని 11వ జాతీయ బొగ్గు వేతన ఒప్పంద బకాయిలు,32శాతం లాభాల వాటా లను సింగరేణి యాజమాన్యం చెల్లించిందని అయితే పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ప్రతి నెల స్వల్ప పింఛను అవసరాలకు అనుగుణంగా లేనందువలన, సౌకర్యవంతమైన, గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఆర్థిక పరిస్థితి పై ఇతరులపై ఆధారపడాల్సి వస్తున్నాడని అన్నారు . కావున ఈ విషయాలు దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా వేతన ఒప్పంద సవరణ బకాయిలు,32శాతం లాభాల వాటా సింగరేణి యాజమాన్యం చెల్లించాలని, అదేవిధంగా కొత్త వేతనాలతో సవరించిన బేసిక్ ఆధారంగా పెన్షన్ వివరాలను కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయానికి పంపించి విశ్రాంత ఉద్యోగులకు రివైజెడ్ పెన్షన్ చెల్లించాలని కోరుతూ సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌కు ఇ-మెయిల్ ద్వారా లేఖను పంపి నట్లు వారు వివరించారు. సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి దీపావళి పండుగకు ముందే వీటిని చెల్లిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

## బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు



మంచిర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్): మంచిర్యాల నియోజక వర్గంలో బిఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నాయకులు మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు వాడిక పూర్ణ చందర్ ఎమ్మెల్యే నివాసంలో చేరారు. మర్యాదపూర్వకంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన అన్నారు. కండువా కప్పి ఆహ్వానించిన మంచిర్యాల యువ నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్ మున్సిపాలిటీలోని 5వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ను తిరిగి భారీ మెజారిటీతో గెలిపించాలని నడిపెల్లి విజత్ కుమార్ ఓటర్లను కోరారు.

## మైనార్టీల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



తిమ్మాపూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్): మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నుస్తులాపూర్‌లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాల మైనార్టీ సోదరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి వారికి గులాబీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలోని నాయకులను ప్రజలను నమ్మే పరిస్థితిలో లేరని, మైనారిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. పేదరికం తొలగించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు, పేద మైనార్టీ యువతుల పెండ్లిళ్ల కోసం షాదీముబారక్ పథకం ద్వారా రూ.100,116 ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ముస్లిం మైనార్టీల పేదరికానికి కారణం 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనే కారణం అని, అన్ని వర్గాలు బాగుంటేనే తెలంగాణ బాగుంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్‌రావుల రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఉప-సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, వంగల శ్రీనివాస్ రెడ్డి, పెట్టం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్గింటి సంజీవరెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ అజాహరుద్దీన్, సయ్యద్ శౌకత్ అలి, సయ్యద్ హుస్సేన్, మొహమ్మద్ జిలానిలతో పాటు మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ బరిలో సిపిఐ పోటీలో లేనట్టేనా...?

- బలమైన అభ్యర్థి వేటలో కాంగ్రెస్, బిజెపిలు

మంచిర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. చెన్నూర్ (ఎస్సీ) నియోజక వర్గం లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఢీకొనే బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. అభ్యర్థి ఎంపిక విషయంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ మల్లగుల్లాలు పడుతున్నాయి. నిన్నటి వరకు కాంగ్రెస్, సిపిఐల ఉమ్మడి అభ్యర్థిగా రేగుంట చంద్ర శేఖర్ తరపున సిపిఐ నిర్వహిస్తుంది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వస్తున్న లీకుల ప్రకారం ఈ స్థానాన్ని సిపిఐ ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఇప్పటి వరకు పొత్తు కురిందని కానీ, కుదరలేదని కానీ కాంగ్రెస్, సిపిఐలు మాత్రం అధికారికంగా ప్రకటించలేదు సరి కదా ఎన్నికలు సమీపిస్తున్నా నాన్చుడు ధోరణిని అవలంభిస్తున్నాయి. ఆలస్యం అవుతున్న కొద్ది ఇక్కడ కాంగ్రెస్ నాయకుల్లో తీవ్ర టెన్షన్ పెరుగుతుందనేది వాస్తవం. ఈ నియోజవర్గంలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు పొత్తును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ స్థానాన్ని సిపిఐకి కేటాయించిన పక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావాహులు తిరుగుబాటు చేస్తామని ఇప్పటికే సంకేతాలిచ్చారు. ఓటరు మైండ్ సెట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ కే చెన్నూర్ లో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇక్కడి కాంగ్రెస్ వాదులు అధిష్టానం వద్ద తెల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో పొత్తు విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం మాత్రం డైలమాలో పడిందని చెప్పాలి. ఈ విషయాలు ఎలా ఉన్నా కాంగ్రెస్ వేసుకుంటున్న లెక్కల ప్రకారం చెన్నూరు సీటులో తామే పోటీకి సిద్ధం అవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. బలమైన నేతగా ఉన్న బాల్క సుమన్ ను ఓడించడానికి బలమైన అభ్యర్థిని నిలబెడితే తప్ప కాంగ్రెస్ పార్టీ తన పూర్వ వైభవాన్ని ఇక్కడ తెచ్చుకోలేదని భావిస్తున్నది. కాంగ్రెస్, సిపిఐల ఉమ్మడి అభ్యర్థిగా సిపిఐకి ఈ స్థానాన్ని కేటాయిస్తే పరిణామాలెలా ఉంటాయన్నది రెండు పార్టీలు సమాలోచనలు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా ఒకవేళ పొత్తు ఉండకపోతే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలును బరిలోకి దింపనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తనకే అవకాశం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సోతుకు సుదర్శన్ ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థిగా ఇక్కడ అందరికి సుపరిచితుడు , పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వివేక్ వెంకట స్వామిని పోటీలోకి దించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వివేక్ పోటీకి విముఖత చూపుతున్నట్లు సన్నిహితుల ద్వారా సమాచారం. రాబోయే పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఒకవేళ తప్పని పరిస్థితిలో కేంద్ర పార్టీ నాయకత్వం ఒత్తిడి తెచ్చి పోటీలో నిలబడితే పోటీ రసవత్తరంగా ఉంటుంది.

## దిష్టిబొమ్మ దహనాన్ని ఖండించిన కాంగ్రెస్



జమ్మికుంట, అక్టోబర్ 27, (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పింగిలి రమేష్ ఇతర బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క ఇతర నాయకులు ఎలక్షన్ కమిషన్ రైతుబంధు రైతులకు సంబంధించిన రుణాలు వృద్ధులకు వికలాంగులకు పెన్షన్స్, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు నవంబర్ 2 లోపు ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరిస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో 2018 జనరల్ ఎలక్షన్ లో ఎలక్షన్ రోజు రైతుబంధు ఇవ్వడం జరిగిందనీ అది మళ్ళీ పునరావృతం కాకుండా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించకుండా ఉండాలని ఎలక్షన్ కమిషన్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కాసుబోజుల వెంకన్న, జమ్మికుంట టౌన్ మండల ఎస్ సి సెల్ ప్రెసిడెంట్లు రాచపల్లి రమేష్, గొట్టే ప్రభుదాస్, మండల ఎన్ ఎస్ యుఐ ప్రెసిడెంట్ వాసాల సుధీర్, మడిపెల్లి అశోక్, పోతుల శ్రీనివాస్ కొత్తూరి సాగర్, చిన్నింటి నాగేందర్, లింగంపెల్లి లింగరావు, రాచపల్లి వంశి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్... భౌతిక దాడులు చేస్తే సహించేది లేదు

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు



తిమ్మాపూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్): కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు హెచ్చరించారు. తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై గురువారం అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకుల భౌతిక దాడులు, దాష్టకానికి పాల్పడ్డ ఘటనను ఖండించారు. మానకొండూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యే రసమయి కి పెరుగుతున్న జనాద రణను చూసి, మళ్లీ మూడోసారి ఎమ్మెల్యేగా రసమయి గెలుపొందడం ఖాయమని భావించిన కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ బలహీన పడటంతో కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైందన్నారు. దీంతో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కవ్వంపల్లి సత్యనారాయణ అనుచరులు అర్ధరాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ మూకలు భౌతిక దాడులకు, విధ్వంసాలకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించుకుంటున్న బిఆర్ఎస్ శ్రేణులను కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో పదుల సంఖ్యలో ఉంటే, మా బిఆర్ఎస్ కార్యకర్తలు వందల సంఖ్యలో ఉన్నారని ఇది కాంగ్రెస్ నాయకులు తెలుసుకొని ప్రవర్తించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గన్నేరువరం జడ్పిటిసి సభ్యులు రవీందర్ రెడ్డి, ఎంపిపి మల్లారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి లతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వొడితెల సతీష్‌కుమార్‌కు మహిళలంతా అండగా ఉండాలి

- ఎంపిపి కొత్త వినీత



చిగురుమామిడి, అక్టోబర్ 27, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిన ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు మహిళలంతా అండగా నిలిచి ఘన విజయాన్నందించాలని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా మహిళా అధ్యక్షురాలు అందె సుజాతతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎల్లుండి మండలంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని మహిళలందరు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు మద్దతు తెలపాలన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా వొడితల సతీష్ కుమార్‌ను గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శారద సదానందం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మెర మంజుల, మాజీ ఎంపిటిసి సభ్యులు మామిడి రాజేశ్వరి, మహిళా అధ్యక్షురాలు చెట్ల సారవ్వ, తాళ్ల ప్రమీల, జంగం స్వరూప, మిట్టపల్లి లక్ష్మి, కత్తుల అరుణ, మిట్టపల్లి రాజేశ్వరి, ధర్పల్లి సుజాత, తోట రజిత, సొల్లు కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27, (మనం న్యూస్) : కెసిఆర్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, వేములవాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కథలాపూర్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ లో ప్రజలు చేరుతున్నారన్నారు. కథలాపూర్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ బోయినిపల్లి వినోద్ కుమార్ సమక్షంలో, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన రాయల్ రెడ్డీస్ యూత్ సభ్యులు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, ఉద్యోగులు, యువ రైతులు సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని వినోద్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పార్టీలో నూతనంగా చేరిన యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం శ్రమించాలని కోరారు.రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.మంత్రి కేటీఆర్ నాయకత్వం లో విదేశీ పెట్టుబడులతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరువుతున్నాయని, ఈ పరిణామం తమలాంటి యువకులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసి వేములవాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా రెపరెపలాడేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రైతు ద్రోహి కాంగ్రెస్

- ఎంపీ వెంకటేష్ నేత



బెల్లంపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): కాంగ్రెస్ రైతు ద్రోహి పార్టీ అని పెద్దపల్లి ఎంపి వేంకటేష్ నేత ఆరోపించారు. బెల్లంపల్లి ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య నివాసంలో శుక్రవారం వేమనపల్లి ప్రజలను బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు, మహిళ, దివ్యాంగుల వ్యతిరేక పార్టీ అన్నారు. గతంలో లాగా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ఓటు హక్కు ను డబ్బుతో కొనవచ్చని భ్రమలో ఉన్నారన్నారు. ప్రజలకు ఎవరికి ఓటు వేయాలని చాలా బాగా తెలుసని కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు రైతులకు చాలా బాగా తెలుసన్నారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ రైతులకు రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు ఆపివేయాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయటం రైతులను మోసం చేయడం లాంటిదన్నారు. మూడోసారి కెసిఆర్ సీఎం అయితే ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాలు సామాన్యుడికి చేరుతాయని అన్నారు.ఇక్కడ వచ్చిన పెట్టుబడిదారులకు ఓటు వేయవద్దని స్థానికుడు చిన్న స్థాయి నుండి వచ్చిన దుర్గం చిన్నయ్యకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరియంట్ కంపెనీ లేబర్ యూనియన్ అధ్యక్షుడు పసునూరి రామ్మోహన్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం

(మొదటిపేజీ తరువాయి)



భూమి కేటాయింపు, పూర్తిస్థాయిలో దళిత బందును అమలు చేయక పోగా కమిషన్ల రూపంలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు దోచుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే మస్లీజ్ పార్టీకి ఓటు వేసినట్టేనని అన్నారు. మూడవ సారి ముఖ్యమంత్రిగా కేటిఆర్‌ను చేయాలనే ఉద్దేశ్యంతోనే కేసిఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, 9 సంవత్సరాల పాలనలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అవినీతి తాండవిస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాల పేరా దోపిడికి పాల్పడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలకు కేంద్ర నిధులు 80 శాతం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటిని తీసుకుని వచ్చి సమ్మక్క సారక్క యూనివర్సిటిగా నామకరణం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని, మహిళలు గౌరవంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఇంటింటికి మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం గత నాలుగు సంవత్సరాలుగా 5 కేజీల ఉచిత బియ్యం అందిస్తున్నామని, కిసాన్ సమృద్ధి యోజన కింద ఎకరానికి రూ. 6వేలును రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్రంలో మరోకసారి కేసిఆర్ అధికారంలోకి వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తాడని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా వివాస్పదంగా ఉన్న అయోధ్య రామాలయం సమస్యను ప్రధాని మోడీ పరిష్కరించారని, కాశ్మీర్ సమస్యను రూపుమాపడంలో కృషి చేశారని తెలిపారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఆరాటపడుతున్నాయని, బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో విద్యావైద్యారంగాన్ని ప్రతిష్టపరుస్తాం: కిషన్‌రెడ్డి**



రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలో వస్తే విద్యా, వైద్యరంగంలో సమూల మార్పులను చేపడతామని, అవినీతి అంతమోందిస్తామని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన జనగర్జన సభలో పాల్గొని మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకులేలాభ పడ్డారని, ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో అందలేదని, రైతులకు రుణమాఫి, నిరుద్యోగులకు ఉద్యోగ నోటి ఫికేషన్‌లు పూర్తిగా అందించలేకపోయారని విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, విద్యకు సరైన వెసులుబాటు ఇవ్వని ముఖ్యమంత్రి మధ్యానికి మాత్రం ప్రధాన్యత ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎల్‌కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యగా అందిస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనికైనా కేంద్ర ప్రభుత్వం నిదులు అధిక మొత్తంలో అందిస్తుందని తెలిపారు. ఉచితంగా పేదలకు 6 కేజీల బియ్యాన్ని ప్రతినెల అందిస్తున్న ప్రభుత్వం బిజెపి అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ పథకమైన అది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల కొరకు మాత్రమే ప్రవేశ పెట్టిందని,వారే లాభపడ్డారని విమర్శించారు. సూర్యాపేటలో అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



మంచిర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్) : స్థానిక ఆరవ వార్డులోని ఎన్‌టిఆర్ నగర్‌లో ప్రజలతో కౌన్సిలర్ శ్వేత రమేష్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాదె సత్యంల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి నడిపెల్లి దివాకర్ రావును మరొకసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, అన్ని వర్గాల వారికి వివిధ రూపాల్లో పథకాలు వర్తిస్తున్నాయని ముచ్చటగా మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మంచిర్యాలలో బారాసా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఎన్నికల నూతన మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, సిపి



నిజామాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించనున్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువైన వసతులను పరిశీలన జరిపారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను నిశితంగా పరిశీలిస్తూ, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్‌లలో వాటర్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, అగ్ని ప్రమాదాలు వంటి వాటికి ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని తన వెంట ఉన్న ఆర్ అండ్ బీ ఇంజినీర్లకు సూచించారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎలక్షన్ అబ్జర్వర్లు పరిశీలన నిమిత్తం వచ్చే సమయానికి మరమ్మతులు, ఆధునికీకరణ పనులన్నీ పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ బి.నరేష్, శ్రీరాం కుమార్, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

## ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివి

- అదనపు ఎస్పీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27, (మనం న్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ భాగంగా శుక్రవారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్, వివిధ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆన్ లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరిస్తూ అన్ని పోలీస్ స్టేషన్స్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీస్ విధులు, పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, ఆయుధాలు, పోలీస్ స్టేషన్ ఆవరణ, టెక్ టీం రూమ్, తదితర పరిసరాలను అలాగే విహెచ్ఎఫ్ వైర్‌లెస్ సెట్ లను చూపించి వారు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించారు. ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి చాలనాలు విధించే పద్ధతి షీ టీమ్ పైన అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ శాఖలో వినియోగించే ప్రతి ఆయుధం వల్ల విద్యార్థులలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఓపెన్ హౌస్ ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేమని వారి త్యాగాలను స్మరిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్,ఆర్ఎస్ఐశ్రవణ్‌యాదవ్‌పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# సవాళ్లను అలవోకగా ఎదుర్కోవాలి

(మొదటిపేజీ తరువాయి)



ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అమిత్షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ట్రైనీ ఐపీఎస్‌ల నుంచి ఆయన గౌరవవందనం స్వీకరించారు. ముందుగా నేషనల్ పోలీస్ అకాడమీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి అమిత్‌షా నివాళులర్పించారు. అనంతరం ఐపీఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేశ ప్రతిష్టలు కాపాడంలో పోలీస్ వ్యవస్థ రోల్ చాలా కీలకమని, దేశాని కి సేవలు అందించ డంలో ఐపీఎస్‌లు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అమిత్షా అన్నారు. పీడిత ప్రజల అభ్యున్నతి, భద్రత కోసం నిబద్ధతతో పనిచేయాలన్నారు. 75వ బ్యాచ్ ఐపీఎస్ శిక్షణలో 33 మంది మహిళలు ఉండడం సంతోషం, గర్వకారణం. సైబర్ నేరాల అదుపు, నేరగాళ్లకు చెక్ పెట్టడంలోనూ టెక్నాలజీపై ఐపీఎస్‌లు దృష్టి కేంద్రీకరించాలి. భవిష్య త్‌లో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను ఐపీఎస్‌లు అలవోకగా ఎదుర్కొవాలి. అంతిమంగా ఐపీఎస్‌లు ప్రజల భద్రత అందించడంలో మనసులు గెలవాలని అమిత్షా పిలుపు నిచ్చారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లుల భించాయి. కర్తవ్య నిర్వహ ణలో అమరవీరుల బలిదానం ప్రేరణ కావాలి. వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు సవాళ్లు విసురుతున్నాయి. క్రిప్టో కరెన్సీతో దేశ ఆర్థిక వ్యవస్థ బల హీనానికి యత్నిస్తున్నారు. హవాలా, నకిలీ నోట్ల కట్టడికి మరింత పటిష్ఠంగా పోరాడాలి. ఆంగ్లేయుల కాలంనాటి 3 చట్టాలను మార్చాల్సి ఉంది. సీఆర్పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్ చట్టాల్లో మార్పులు చేయాల్సి ఉంది. ఈ మూడు చట్టాల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసి పార్లమెంట్ ముందుంచింది. త్వరలోనే నేర చట్టాల బిల్లు ఆమోదం పొందుతుంది. శాసననాలను సురక్షితంగా ఉంచడమే పాత చట్టాల ఉద్దేశంగా ఉండేది. ప్రజల హక్కులను సురక్షితంగా ఉంచడం కొత్త చట్టాల ఉద్దేశం. కొత్త చట్టాల ఆధారంగా అధికారులు ప్రజలకు రక్షణ కల్పించాలి అని అమిత్షా పిలుపునిచ్చారు. ట్రైనీ ఐపీఎస్‌ల్లో 14 మందిని తెలుగు రాష్ట్రాలకు కేటాయించారు. విజయవంతంగా మొదటి దశ శిక్షణ పూర్తి చేసిన యువ ఐపీఎస్ అధికారులు విధినిర్వహణలో తొలి అడుగు వేయబో తున్నారు. శుక్రవారం ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అ కాడమీ (ఎస్వీపీఎన్పీఏ)లో 75వ రెగ్యులర్ రిక్రూటీస్ (ఆర్ఆర్) బ్యాచ్‌కు చెందిన 155 మంది యువ ఐపీఎస్ అధికారులు, వీరితోపాటు శిక్షణ పొందిన మరో 20 మంది విదేశీ అధికారులు పాసింగ్ ఔట్ పరేడ్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళ సై, తెలంగాణ డీజీపీ అంజనీ కు మార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతుల వ్యతిరేకి

- జడ్పీటీసి సభ్యులు చీటి లక్ష్మణ్ రావు



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల వ్యతిరేకి అని జడ్పీటిసి సభ్యులు చీటి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతుల వ్యతిరేకి కాబట్టి రైతుబంధును ఆపాలంటూ మాట్లాడుతున్నారు. ఇందులో భాగంగానే ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధును ఆపాలంటూ ఈసీకి ఫిర్యాదు చేశామంటూ తెలిపారని లక్ష్మణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై ఇంత కక్ష కడుతున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో మట్టి కరిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో రైతుల పక్షపాతి అయిన బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని తెలిపారు. నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి రేణుక కిషన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె సుభాష్, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుళ్ళ పెల్లి నర్సింహారెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు జంగిడి సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, ఎంపీటీసీలు మధు, నాయకులు రాజు నాయక్, వరద సతీష్, అజ్మీర తిరుపతి నాయక్, నాయకులు హాసన్ బాయి, రాజు, అనిల్, ప్రమోద్, ముందటి రాము, పసుల భాస్కర్, సిరికొండ నాగరాజు గన్నమనేని సుధాకర్ రావు, సురభి కాంతారావు, కాలు నాయక్, ప్రమోద్ బంటీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ విధి విధానాలు సమన్వయ సమావేశం



ధర్మపురి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి మోహన్ జోషి ,జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ధర్మపురిలోని స్థానిక శ్రీలక్ష్మీ నరసింహ గార్డెన్స్ నియోజకవర్గ స్థాయి బూత్ ఏజెంట్ల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ ఏజెంట్ల నిర్వహించవల్సిన విధులు,నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి ఏమి లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు. తప్ప అర్హులైన పేద వారికి ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, ఎంపిటిసి తిరుపతి, సర్పంచ్ సత్యనారాయణ, మురళి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిలి, వెల్లటూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, పెగడపల్లి మండల యూత్ అధ్యక్షుడు అనిల్, ధర్మారం మండల యూత్ అధ్యక్షుడు మహిపాల్, బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, గొల్లపెల్లి మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, టౌన్ యూత్ అధ్యక్షులు తిరుపతి, టౌన్ అధ్యక్షులు మహేష్, అసెంబ్లీ అధ్యక్షులు శ్రవణ్, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్టింగ్ ఆపరేషన్‌లో సక్సెస్ అయిన మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్) : కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామసర్పంచ్ డొంకన విజయమొగిలి తెలంగాణ ఉద్యమం నుండి తెలంగాణ రాష్ట్ర సిద్ధించే వరకు అహర్నిశలు కష్టపడి పార్టీని ముందుండి నడిపించి మనోహర్‌రెడ్డిని రెండుసార్లు గెలవడానికి ముఖ్య భూమిక పోషించిన సర్పంచ్ ఆ పార్టీలో ఉండలేక అవమానాలు ఎదుర్కొని టిఆర్ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరుతూ తనకున్న అనుభవాన్ని అంతా జోడించి విజయరమణారావు గెలుపు కోసం రేపటి నుంచే మొదలవుతా అని శపథం చేసి విజయరమణారావు గెలుపు కోసం కృషి చేస్తానని ఎన్నో ప్రలోభాలకు గురిచేసఇన లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని ఆయన ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి నాయకత్వం సరిగా లేదని ఆయన అన్నారు. డొంకన విజయమౌళితో పాటు కూనారం వార్డు సభ్యులు వెన్నంపల్లి మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి పనస మల్లన్న, మాజీ ఎంపిటిసి కొమురయ్య, వెళ్ల రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేణ సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ సర్పంచు మాదాసు సతీష్, కలిముద్దీన్ సజ్జు ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్‌యాదవ్, మండల యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ, నాయకులురానా వీణ, శ్రీనివాస్, క్రాంతి, కుమార్, లంక సదయ్య, ఆరెల్లి రమేష్, ఆయా గ్రామాల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సేవ్ ఆధ్వర్యంలో స్కూల్ కిట్ల పంపిణీ



ఆర్మూర్, అక్టోబర్ 27 (మనం న్యూస్): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సలో భాగంగా సర్వీస్ నౌ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ స్థాపించిన 'యూత్ ఫర్ సేవ' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇస్సపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు రాజ గంగారం ఆధ్వర్యంలో స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి రోజా మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం తమ సంస్థ ద్వారా తోడ్పాటు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు స్వరూప హరీష్ , ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్, శ్రీనివాస్, లింబాద్రి, కృష్ణారెడ్డి, భాను ప్రకాష్, మాలతి, వీణ మమత ,లీల, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



మంథని, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మంథని మండలం మైదుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల పోచం శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఏ ఆర్జీ-3 ఏరియాల్లో పర్యటించిన డైరెక్టర్ ఆపరేషన్స్



రామగిరి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : నిర్ధేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి తగిన చర్యలను తీసుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వి కె శ్రీనివాస్ అన్నారు. శుక్రవారము ఆయన అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిని సందర్శించి, బొగ్గు ఉత్పత్తి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం ఏపిఏ కె.వెంకటేశ్వరులతో పాటు సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించి, నిర్ధేశించిన ఉత్పత్తి లక్షా ్యలను సాధించుకోవడానికి భవిష్యత్తులో ఏ విధమైన చర్యలు చేపట్టాలన్న అంశంపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఆర్జీ -3 ఏరియాలోని ఓసీపీ -2 ఉపరితల గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. వారికి ఆర్జీ-3 జీఎం ఎన్, సుధాకరరావు ఉత్పత్తి లక్షా ్యలను అనుగుణంగా తీసుకుంటున్న చర్యపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పీ. ఎలీషా, ఎస్‌వోటు జీఎం డి. బైద్య, ప్రాజెక్ట్ అధికారులు కే. నాగేశ్వరరావు, కే. రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్‌లు టి. రఘురాం, పి. నాగరాజు, ఎస్ఓ ఎం కే. జనార్ధన్, కేవి రామరావులతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినయ్ రెడ్డి ప్రచారం



ఆర్మూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి ఆలూరులోని గగ్గుపల్లి, ఆలూరు, దీకంపల్లి, కల్లెడ గ్రామాల్లో విజయభేరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా ఈ గ్రామాలు సస్యశ్యామలం అయి రైతులు ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారు అని, ఈ పదేళ్ల బిఆర్ఎస్ జీవన్ రెడ్డి పాలనలో ఈ గ్రామాల్లో జరిగిన మేలు శూన్యమన్నారు. జీవన్ రెడ్డి చేతకాని తనం వల్ల ఆలూరు మండలం ఏర్పాటులో జాప్యం అయిందని ఇప్పటికి మండల కేంద్రానికి ఉండాల్సిన అర్హతలు సౌకర్యాలు కల్పించటంలో జీవన్ రెడ్డి విఫలం అయ్యారన్నారు, ఒక్క గ్రామంలో కూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కాని ఇళ్ల స్థలలు కాని ఇవ్వలేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటిలు అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాల్ల సాయిరెడ్డి, డేగ పోశెట్టి, కోలా వెంకటేష్, విట్టం జీవన్, ముక్కెర విజయ్, మల్లరెడ్డి, ముత్యం, ఉదయ్, ధర్మపురి, నవనీత్, శ్రీకాంత్, వినోద్, మురళి, శ్రీనివాస్, రవికాంత్ రెడ్డి, జిమ్మి రవి, అబ్దుల్ ఫాయిూమ్, అబ్దుల్ బారి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టర్, సిపి బదిలీ

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి. గోపి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడులను బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం ఉత్వర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 20 మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను బదిలీ చేసిన ఇసి, తాజాగా ఈ ఇద్దరిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల సందర్భంగా జిల్లాలో చోటుచేసుకుంటోన్న పరిణామాలపై విపక్షాలు చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన ఎన్నికల సంఘం ఇద్దరు అధికారులపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. బదిలీ చేసిన కలెక్టర్, కమిషనర్లను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

# దీవించండి... సేవచేస్తా

- ఒక్క అవకాశం ఇవ్వండి... మీ కష్టాల్లో తోడుంటా
- గెలిపించే బాధ్యత మీది... అభివృద్ధి చేసే బాధ్యత నాది
- నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ధ్యేయం
- పల్లాకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు, పార్టీ శ్రేణులు

కొమురవెల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): కొమురవెల్లి మండల ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తానని, ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ కష్టాల్లో తోడుంటానని, గెలిపించే బాధ్యత మీది... అభివృద్ధి చేసే బాధ్యత నాది... ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం పని చేస్తానని ఎమ్మెల్సీ, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రసూలాబాద్, ఐనాపూర్, తపాస్‌పల్లి, గురువన్నపేట గ్రామాల్లో పర్యటన చేపట్టారు. బిఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన పల్లాకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పల్లా ప్రతి ఒక్కరిని పేరుపేరున ఆప్యాయంగా పలకరించారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. ప్రజలు ఏది కోరుకుంటే అది చేస్తానన్నారు. ప్రజల అండదండలు, ప్రోత్సాహంతోనే జనగామ నియోజకవర్గానికి పని చేసే అదృ







స్టం కేసీఆర్ ఇచ్చారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం శ్రమిస్తానన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల ద్వారా పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు అభిమానులు జై కేసీఆర్, జై పల్లా అంటూ నినాదాలు చేశారు.

**- మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు దిమ్మ తిరుగుతుంది**

రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ, మిషన భగీరథ వంటి ఎన్నో పథకాలతో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను చూసి ప్రతిపక్షాలకు దిమ్మ తిరుగుతుందని, ఏం చేయాలో పాలుపోక ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా అన్నారు. కాంగ్రెస్ అధికారమిస్తే వ్యవసాయానికి 3 గంటలే కరెంటు దిక్కవుతుందని, గత్యంలో రైతులకు మాత్రమే రూ. 5 లక్షల బీమా కల్పించగా ఇప్పుడు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసీఆర్ ప్రతి ఇంటికి బీమాతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కేసీఆర్ కావాలా. పూటకో సీఎం మారే కాంగ్రెస్ కావాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు.

**- నన్ను ఆదరించండి.. అభివృద్ధి చేస్తా**

ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని, అభివృద్ధి చేసి చూపిస్తాను.. ఓటర్లే తన దేవుళ్లని, తాను పూజారిగా సేవలు చేసుకుంటానన్నారు. ఒక పక్క ప్రజా సంక్షేమం, మరో పక్క అభివృద్ధి రెండు కళ్లలా భావించి ముందుకు సాగుతానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతమన్నారు. మూడవసారి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 90 లక్షల మందికి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నిరుపేద మహిళలకు నెలకు రూ.3 వేలు పింఛన్, రూ. 400లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. కావున ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రసూలాబాద్ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఐనాపూర్ గ్రామస్తులు మెరుగు కృష్ణ గౌడ్, వైస్ ఎంపిపి కయిత రాజేందర్‌రెడ్డి, తపాస్‌పల్లి గ్రామస్తులు, గురువన్నపేట గ్రామస్తులు బుడిగె గురవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- తహసీల్దార్‌కు నాయకుల వినతి



చేర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్): వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జోగిని పల్లి రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ హాజరై మాట్లాడారు. రైతులు వరి చేసి వడ్లను ఐకెపి, పిఎసిఎస్ వ్యవసాయ మార్కెట్ యార్డు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పది రోజులు గడుస్తున్నా నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, బార్దాన్, జల్లెడ మిషన లారీల వంటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కత్తుల భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, సిద్ధిరాం భద్రయ్య, ఏషబోయిన కవిత, మహదేవులు, ఎల్లయ్య, లచ్చవ్వ, రజిత, మల్లేశం, సురేందర్, కనకయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో 200 నామినేషన్‌లు వేస్తాం

- అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రఘురామారెడ్డి




సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక తెలంగాణ ఉద్యమకారులకు ఐక్యవేదిక తెలంగాణ దళిత సంఘాల జేఏసితో కలిసి వచ్చే ప్రజా సంఘాలతో కలిసి సిద్దిపేట నియోజకవర్గంలో రెండు వందల నామినేషన్‌లు వేసి హరీష్‌రావుకు బుద్ధి చెప్తామని అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రఘురామారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాటాలకు బదులుగా కపట నాటకం ఆడి పెట్రోల్ పోసుకున్న వ్యక్తికి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. 1386 మంది తెలంగాణ అమరవీరుల చావులకు కారణం హరీష్‌రావేనని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులకు నేనున్నా అని ఉద్యమాలు చేయించి, నేడు ఆ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించడానికి కూడా సమయం లేదా అని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబానికి బుద్ధి చెప్పడానికి తెలంగాణను రక్షించుకోవడానికి తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ దళిత బిడ్డలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నిజమైన తెలంగాణ అమరవీరులకు, 1386 మంది చావులకు కారణమైన హరీష్‌రావుకు మధ్య జరుగుతున్న పోటీయే ఈ ఎన్నిక అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు మమత, సునీత, లక్ష్మమ్మ, ప్రేమలత, లింగమ్మ పాల్గొన్నారు.

## హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు కరపత్రం ఆవిష్కరణ



తొగుట, అక్టోబర్ 27, (మనం న్యూస్): తొగుట మండల కేంద్రంలో హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు మాదిగల యుద్ధభేరి నవంబర్ 5న జరిగే సభ కరపత్రం ఆవిష్కరణ శుక్రవారం తొగుటలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయపరమైన వాటాకై రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని, ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే డప్పు చెప్పు వృత్తిదారులకు రూ. 4 వేల పెన్షన్ ప్రకటించాలన్నారు. పదేళ్లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలని, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక ఇతర ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హైదరాబాద్ జిల్లాకు భాగమతి జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ సిద్దిని రాజమల్లయ్య మాదిగ, జిల్లా గౌరవ అధ్యక్షులు బొంబాయి వెంకన్న, సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల కృష్ణ, తొగుట మండల అధ్యక్షులు లింగాల మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు లింగాల స్వామి, కాసర్ల నర్సింలు, చందాపూర్ బాల్‌నర్సు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం

- జెడ్పీటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి



నంగునూరు, అక్టోబర్ 27, (మనం న్యూస్): ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జెడ్పీటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బద్దిపడిగ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రైతుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. బిఆర్ఎస్ రైతుల కోసం పాటుపడుతుంటే కాంగ్రెస్ పార్టీ వాటిని రైతులకు అందకుండా ఆపాలని చూస్తుందన్నారు. ఆరు నూరైనా రాబోయేది తెరాస ప్రభుత్వమే అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. తెరాస ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు మాత్రమే అవసరమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలు వచ్చినపుడు బీజేపి, కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తిరుగుతారని, ఎన్నికల తర్వాత బీజేపి, కాంగ్రెస్ నాయకులు పత్తా లేకుండా పోతారన్నారు. జరగబోయేఎన్నికల్లో మంత్రి హరీష్‌రావు లక్షా యాభై వేళ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రావుల సారయ్య, తెరాస మండల పార్టీ అధ్యక్షులు అనగాని లింగం గౌడ్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, రామచంద్రారెడ్డి, సంగు పురేందర్, వేముల వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సిరికొండ మణితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బిచ్చగాళ్లు వస్తున్నారు... జాగ్రత్త

- కొలువులు లేకపోయినా క్వాటర్ సీసాలు దొరుకుతాయి
- మోసపోయి గోసపడకండి
- బీజేపితోనే అభివృద్ధికి అందలం
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు




దౌల్తాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక ఎమ్మెల్యే, బీజేపి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు ఓటర్లను కోరారు. శుక్రవారం రోజున దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి, లింగాయిపల్లి తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల సమయంలోనే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లను కోరారు. ఒక తండాలో పుట్టి పెరిగిన మహిళను దేశ రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపికే దక్కిందని, మన పిల్లలకు కూడా కొలువులు రావాలంటే బీజేపి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కరోనా సమయంలో పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. లింగాయపల్లి తండాలో సేవాలాల్ మహరాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తండా మహిళలు గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధం చేసి దుబ్బాక ప్రజలు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ప్రతి గ్రామానికి డబుల్ బెడ్‌రూమ్ రావాలంటే పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాళ్లు వచ్చినట్టు వచ్చి ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇంత వరకు రుణమాఫీ జాడలేకుండా పోయిందని మండిపడ్డారు. బిసిబంధు, దళితబంధు ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం కొలువులు లేవు కానీ గ్రామాల్లో మద్యం మాత్రం ఏరులై పారిస్తుందన్నారు. ఉదయం కిరాణ కొట్టులో పేస్ట్ మాత్రం దొరకదు కానీ క్వాటర్ సీసా మాత్రం దొరుకుతుందని ఆయన మండిపడ్డారు. అనంతరం దీపాయంపల్లిలో నూతనంగా ప్రతిష్టిస్తున్న పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి, బొల్లం స్వామి, సర్పంచ్‌లు దేవి యాదగిరి, సురేందర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, కుమ్మరి నర్సింలు, ప్రసాద్‌రావు, రంజిత్, నరసింహారెడ్డి, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ది ఆడలేక మద్దెల తప్పలా ఉంది

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి



బెజ్జంకి, అక్టోబర్ 27, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వానికి పథకాలను అమలు చేసే పరిస్థితి లేక కాంగ్రెస్‌పై విమర్శలు కురిపిస్తుందని, బిఆర్ఎస్ ఆడలేక మద్దెల తప్పులా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొనసాగింపు పథకాలైన రైతుబంధు, రుణమాఫీ, పింఛన్లు, దళితబంధు, గృహలక్ష్మి, బిసి సహాయం వంటి అన్ని నవంబర్ 2వ తేదీ లోపు ప్రజలకు ఇవ్వాలని కాంగ్రెస్ ఫిర్యాదులో పేర్కొందన్నారు. కేవలం ప్రొసీడింగ్‌లు చూపి ప్రజలను మభ్యపెట్టడం సరి కాదన్నారు. దమ్ముంటే నవంబర్ 2లోపు ఇచ్చినట్లయితే మీరు మోసం చేయలేదని ఒప్పుకుంటామని, లేనిపక్షంలో మోసగాళ్లుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే ఈసి, ప్రభుత్వ యంత్రాంగం చూసీ చూడనట్లు ఉండడం శోచనీయమన్నారు. ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సంక్షేమాన్ని సాగదీస్తూ ఇవ్వడానికి చేతకాక మీ తప్పును కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారన్నారు. సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని, ఏ పథకమైనా అందరికీ సమానంగా ఇచ్చింది కానీ బిఆర్ఎస్ మాదిరిగా బంధువులకు, కమీషన్‌ల కోసం ఆశపడలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏడుపాయల ఆలయం మూసివేత

పాపన్నపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత దేవస్థానం శనివారం రోజున చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు ఆలయం మూసి వేయబడుతుందని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. తిరిగి ఆదివారం ఆలయ సంప్రోక్షణ, అమ్మవారి అభిషేకం అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు వారు వెల్లడించారు. భక్తులు సహకరించాలని వారు కోరారు.

## తప్పుడు పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తప్పవు

- సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత



సిద్దిపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్ ప్రతినిధి): ఎన్నికలు సమీపిస్తు న్న వేళ సోషల్ మీడియాలో విద్వేష పూరిత, తప్పుడు పోస్టులు పెడితే సదరు వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ యువత భవిష్య త్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అన వసరమైన పోస్టులు పెట్టి ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని, వారు ఇబ్బంది పడవద్దని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. సామాజి క మాధ్యమాల్లో అసభ్యకకరమైన చిత్రాలు, వీడియోలు, పోస్ట్ చేయ వద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు, కామెంట్‌లు చేయరాదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహ రించడం జరుగుతుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసే టప్పుడు జాగ్రత్తతో అప్రమత్తంగా వ్యవహరించాలని, లేదంటే పర్య వసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. విద్వేషకర పోస్టులు చేసినా, షేర్ చేసినా వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీస్ కమీషనర్ కంట్రోల్ రూమ్ వాట్సప్ నెంబర్ 87126 67100కు తెలి యజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు



దౌల్తాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): నేడు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో దౌల్తాబాద్, రాయపోల్, నార్సింగి, చేగుంట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారన్నారు. కావున ఉదయం 10 గంటల వరకు మండల నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బిసి సెల్ అధ్యక్షులతోపాటు అన్ని విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భద్రయ్య, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు బండర్‌లాలుతోపాటు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి మండల కో ఆప్షన్ సభ్యులు రాజీనామా

పాపన్నపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): పాపన్నపేట బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. పాపన్నపేట మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ గౌస్ పాషా మండల కేంద్రంలోని దుర్గమ్మ గైని వద్ద శుక్రవారం రాజీనామా ప్రకటించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2008 నుండి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న తనకు ప్రభుత్వం నుండి కానీ, ఎమ్మెల్యే నుండి గానీ ఎలాంటి సహకారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న తోటి మైనార్టీ సోదరులకు తానేమీ చేయలేకపోయానని, అందుకే బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నానన్నారు. కాగా ఏ పార్టీలో చేరుతారన్నది వెల్లడించలేదు. ఆయనతోపాటు బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు పోతేదార్, ఉమా మహేశ్వర్, ఖుర్షీద్, మన్సూర్, హఫీజ్, అఫ్జల్, తాజ్, నగేష్‌లు రాజీనామా చేశారు.



# చేతులు లేకపోయినా చరిత్ర సృష్టించింది.. 16 ఏళ్లకే ఆర్చరీలో దేశం పేరు నిలబెట్టింది

వైకల్యం శరీరానికే కానీ, ప్రతిభకు కాదు అని నిరూపించింది.. 16 ఏళ్ల శీతల్ దేవి. చేతులు లేకపోయినా కాళ్లతోనే విల్లు ఎక్కుపెట్టి ఒకటి కాదు.. ఏకంగా రెండు బంగారు పతకాలను సాధించిపెట్టింది. దీంతో ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి ఆర్మ్ లెస్ ఫిమేల్ ఆర్చర్గా రికార్డులకెక్కింది. ఈ రికార్డ్తో ఇప్పుడు శీతల్ పేరు దేశ వ్యాప్తంగా మారుమోగిపోతోంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న పారా ఆసియా గేమ్స్లో భారత్ తరపున ఆర్చరీలో పోటీపడిన శీతల్.. మిక్స్డ్ టీమ్ ఆర్చరీ ఈవెంట్తో పాటు మహిళల వ్యక్తిగత విభాగంలో కూడా బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించింది. పారా ఆసియా గేమ్స్లో ఆర్చరీ విభాగంలో భారత్కు బంగారు పతకం రావడమే కాదు.. ఒకే ఎడిషన్లో ఆర్చరీ విభాగంలో 2 బంగారు పతకాలు రావడం కూడా ఇదే తొలిసారి. మొదట మిక్స్డ్ టీమ్ ఆర్చరీ ఈవెంట్లో మరో పారా అథ్లెట్ రాకేశ్ కుమార్తో కలిసి పాల్గొన్న శీతల్.. చైనాకు చెందిన యుషాన్ లిన్, జిన్లియాంగ్ ఐలను 151-149తో ఓడించి గోల్ మెడల్ పట్టేసింది. ఆ తర్వాత ఇండివిడ్యువల్ కాంపౌండ్ ఈవెంట్ ఫైనల్స్లో సింగపూర్ కు చెందిన అలీమ్ నూర్ సయాహిదాను 144-142 తేడాతో ఓడించి విజేతగా నిలిచింది. ఇది మాత్రమే కాదు విమెన్స్ డబుల్స్ విభాగంలో కూడా సిల్వర్ సాధించింది. అయితే శీతల్ జన్మించి నప్పుడు ఫోకోమెలియా సింద్రోమ్తో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో అవయవాలు అభివృద్ధి చెందవు. దీనివల్లే శీతల్కు చేతులు అభివృద్ధి చెందలేదు. దీంతో చిన్నప్పుడు శీతల్ తనకు చేతులు లేవని చాలా బాధపడేది. కానీ తర్వాత్తర్వాత తన అంగవైకల్యాన్ని జయించేలా, దాన్ని మరిపించే లా ఏదైనా సాధించాలనుకుంది. ఆ క్రమంలోనే ఆర్చరీ ఆమెను ఆకర్షించింది. చేతులు లేకపోవడంతో కాళ్లు, పాదాల సాయంతో బో ఎక్కుపెట్టి భుజం, తల సాయంతో యారోను షూట్ చేయడం ప్రాక్టీస్ చేసింది. పట్టుదలగా కృషి చేసి సక్సెస్ సాధించింది. ఇప్పుడు వరుస విజయాలు సాధిస్తూ దేశం పేరు నిలబెడుతోంది.

## సఫారీల కొత్త తురుపుముక్క.. వాళ్లు లేని లోటు తీరుస్తున్న జాన్సెన్

భారత్ వేదికగా జరుగుతున్న వన్డే వరల్ కప్లో సౌతాఫ్రికా అంచనాలకు మించి రాణిస్తున్నది. అన్ని రంగాలలో సమిష్టిగా రాణిస్తన్న సఫారీలు.. ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు. క్వింటన్ డికాక్, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్ వంటి బ్యాటర్లతో పాటు బౌలింగ్లో రబాడా, కొయెట్జ్, ఎంగిడీలు దక్షిణాఫ్రికా విజయాలలో భాగస్వాములవుతున్నారు. వీళ్లందరికంటే సఫారీ విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్న మరో ఆటగాడు మార్కో జాన్సెన్. 23 ఏండ్ల ఈ యువ పేస్ ఆల్ రౌండర్.. అద్భుత ప్రదర్శనలతో ప్రపంచకప్లో సఫారీల సవారీని దగ్గరుండి నడిపిస్తున్నాడు. బౌలింగ్తో పాటు బ్యాటింగ్లో దుమ్ము రేపుతూ పర్ఫెక్ట్ ఆల్ రౌండర్గా ఎదుగుతున్నాడు.

### దిగ్గజాల బాటలో..

గతంలో నాణ్యమైన పేస్ ఆల్ రౌండర్లను ప్రపంచ క్రికెట్కు అందించిన చరిత్ర సౌతాఫ్రికాకు ఉంది. బ్రియాన్ మెక్మిలాన్, షాన్ పొలాక్, లాన్స్ క్లూసెనర్తో పాటు వరల్ నెంబర్ వన్ ఆల్ రౌండర్ జాక్వస్ కలిస్ కూడా ఆ దేశానికి చెందినవాడే. 90వ దశకంతో పాటు ఈ శతాబ్దపు తొలినాళ్లలో ప్రొటీస్ జట్టు విజయాలలో కలిస్, పొలాక్, క్లూసెనర్ల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. కానీ ఈ త్రయం నిష్క్రమణ తర్వాత అల్బీ మోర్కెల్ కొద్దిరోజుల పాటు ఆ బాధ్యతలను నిర్వర్తించాడు. మోర్కెల్ రిటైర్ అయ్యాక సౌతాఫ్రికాకు నిఖార్సైన పేస్ ఆల్ రౌండర్ కొరత వేధిస్తోంది. మధ్యలో క్రిస్ మోరిస్ వంటి ఆటగాళ్లు వచ్చినా వాళ్లు అలా వచ్చి ఇలా వెళ్లారు. కానీ రెండేండ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చిన జాన్సెన్.. సౌతాఫ్రికాకు పేస్ ఆల్ రౌండర్ కొరతను తీరుస్తున్నాడు. 2022లో భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లినప్పుడు టెస్టులలో బ్యాటింగ్లో ఫర్వాలేదనిపించిన జాన్సెన్.. బౌలింగ్లో ఆకట్టుకున్నాడు. వన్డేలలో గతేడాది భారత్తో మ్యాచ్లోనే ఎంట్రీ ఇచ్చిన



జాన్సెన్.. లోయరార్డర్లో ఉపయుక్తకరమైన పరుగులు చేస్తున్నాడు. ఇప్పటివరకూ 20 వన్డేలు ఆడిన జాన్సెన్.. ఏడో స్థానంలో బ్యాటింగ్కు వస్తూ 35.27 సగటుతో 388 పరుగులు చేశాడు. బౌలింగ్లో 31 వికెట్లు పడగొట్టాడు.

### వరల్డ్ కప్‌లో సూపర్ హిట్..

వరల్ కప్లో జాన్సెన్ను దక్షిణాఫ్రికా ప్రధాన బౌలర్గా తీసుకొచ్చింది. రబాడా వంటి వరల్ నెంబర్ వన్ బౌలర్ను సైతం పక్కనబెట్టి జాన్సెన్తో తొలి ఓవర్ వేయిస్తోంది. అతడు కూడా జట్టు నమ్మకాన్ని వమ్ము చేయడం లేదు. ప్రపంచకప్లో ఇప్పటివరకూ ఆరు మ్యాచ్ (పాకిస్తాన్ మ్యాచ్తో కలిపి)లు ఆడిన జాన్సెన్.. ప్రతీ మ్యాచ్లోనూ 2 వికెట్లు (పాకిస్తాన్తో మూడు వికెట్లు) తీసిన అతడు మొత్తంగా 13 వికెట్లు పడగొట్టాడు. ప్రారంభ ఓవర్లలోనే వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్లను ఒత్తిడిలోకి నెట్టడంలో జాన్సెన్ సక్సెస్ అవుతున్నాడు. బంతితోనే గాక బ్యాట్తో కూడా జాన్సెన్ రెచ్చిపోతున్నాడు. ఈనెల 21న ఇంగ్లండ్తో మ్యాచ్లో ఆ 35 బంతుల్లోనే 75 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్లో 26 పరుగులు చేసిన అతడు.. అవకాశం వచ్చినప్పుడల్లా బ్యాట్ ఝుళిపిస్తున్నాడు. ఇప్పటివరకూ ఐసీసీ ట్రోఫీ నెగ్గని జట్టుగా ఉన్న సౌతాఫ్రికాకు జాన్సెన్ మెరుపులతో పాటు మిగతా ఆటగాళ్ల ప్రదర్శన తోడైతే భారత్లో ఆ జట్టు తన చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకోవడం పెద్ద కష్టమేమీ కాదు.

## ఫ్రీ హిట్ మిస్ అయిన తరువాత బాబర్ ఆజమ్ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్..!!

ఐసీసీ ప్రపంచకప్ 2023లో ఆసక్తికరమైన మ్యాచ్ కొనసాగుతోంది. వరుస విజయాలతో దూసుకెళ్తోన్న దక్షిణాఫ్రికాతో ఢీకొడుతోంది పాకిస్తాన్. చెన్నై చెపాక్లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ రెండు జట్లు తలపడుతున్నాయి.

### ఈ రెండు జట్లకూ కీలకమైన గేమ్ ఇది.

పాకిస్తాన్కు డు ఆర్ డై మ్యాచ్ ఇది. ఇందులో గెలిస్తేనే ఆ జట్టు సెమీ ఫైనల్స్ చేరడానికి కొద్దో, గొప్పో అవకాశాలు ఉంటాయి. ఓడిందంటే మాత్రం పెట్టే బేడా సర్దుకోక తప్పదు. ఇప్పటివరకు ఆడిన అయిదు మ్యాచ్లల్లో బాబర్ ఆజమ్ సేన గెలిచింది రెండింట్లోనే. వరుసగా మూడు మ్యాచ్లల్లో పరాజయాన్ని చవి చూసింది. హ్యాట్రిక్ ఓటములను మూటగట్టుకుంది.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు దిగిన పాకిస్తాన్.. తడబడుతోంది. భారీగా పరుగులు చేయడంలో మరోసారి విఫలమైంది. దక్షిణాఫ్రికా బౌలర్ల ముందు చేతులెత్తేసింది. 36 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది పాకిస్తాన్. కేప్టెన్ బాబర్ ఆజమ్ మినహా మిగిలిన వారెవరూ ఎక్కువ సేపు క్రీజ్లో నిల్చోలేకపోతున్నారు.

అబ్దుల్లా షఫిక్- 9, ఇమామ్-ఉల్ హక్- 12 పరుగులు చేసి మార్కో జన్సెన్ బౌలింగ్లో వెనుదిరిగారు. కేప్టెన్ బాబర్ ఆజమ్- 50, వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్- 31, ఇఫ్తికర్ అహ్మద్- 21 అవుట్ అయ్యారు. ప్రస్తుతం సవూద్ షకీల్- 36, షాదబ్ ఖాన్-27 పరుగులతో క్రీజ్లో ఉన్నారు. తబ్రేజ్ షాంసీ-2, గెరాల్ కోయెట్జీ ఒక వికెట్ పడగొట్టారు.

ఈ మ్యాచ్లో బాబర్ ఆజమ్ కాస్త గట్టిగానే ఆడాడు. 65 బంతుల్లో ఒక సిక్సర్, నాలుగు ఫోర్లతో సరిగ్గా 50 పరుగులు చేశాడు. తబ్రేజ్ షాంసీ బౌలింగ్లో వికెట్ కీపర్ క్వింటన్ డికాక్కు క్యాచ్ ఇచ్చి అవుట్



అయ్యాడు. ఈ టోర్నమెంట్లో బాబర్ ఆజమ్ చేసిన మూడో హాఫ్ సెంచరీ ఇది. జట్టు ఇన్నింగ్కు కొంత వరకు ఊపిరి పోసింది అతని ఇన్నింగ్.

తబ్రేజ్ షాంసీ బౌలింగ్లో బాబర్ ఆజమ్.. ఓ ఫ్రీ హిట్ను మిస్ అయ్యాడు. భారీ షాట్ ఆడబోయాడు గానీ నిరాశపరిచాడు. ఆ ఫ్రీ-హిట్ను బౌండరీగా మలచలేకపోయాననే అసహనం అతని ముఖంలో స్పష్టంగా కనిపించింది. తన ఆగ్రహాన్ని, అసహనాన్ని అతను దాచుకోలేకపోయాడు. ఆ తరువాత అతను ఇచ్చిన ఎక్స్ప్రెషన్స్ బాబర్ అసహనానికి అద్దం పట్టింది. ఫ్రీ హిట్కు బౌండరీ మిస్ అయిన వెంటనే గట్టిగా అరవడం కనిపించింది.


తాజాగా మరో హీరోయిన్ కూడా గ్లామర్ షోలో రెచ్చిపోతుంది. ఆమెవరో కాదు.. మాళవిక మోహనన్. మాస్టర్‌తో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ బ్యూటీ. ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినా కూడా పెద్దగా గుర్తింపు అయితే రాలేదు. తెలుగులో ఇప్పటి వరకు ఒక్క కూడా చేయలేదు మాళవిక. తొలి సినిమానే ప్రభాస్ లాంటి పాన్ ఇండియన్ హీరోతో నటిస్తుంది ఈ బ్యూటీ. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమాలో మాళవిక మోహనన్ ఓ హీరోయిన్. ఈమెతో పాటు మరో ఇద్దరు బ్యూటీస్ కూడా ఈ సినిమాలో ఉన్నారు. అయితే మెయిన్ హీరోయిన్ మాత్రం మాళవికే. ఈ సినిమాతో తనకు తెలుగులో మంచి గుర్తింపు వస్తుందని నమ్ముతుంది మాళవిక. తమిళంలో విజయ్ లాంటి హీరోతో నటించిన తర్వాత కూడా ఈమెకు పెద్దగా ఫోకస్ అయితే రాలేదు. దాంతో గ్లామర్ షోకు తెర తీసింది ఈ బ్యూటీ. అది కూడా అలాంటిలాంటి గ్లామర్ షో కాదు.. ఏకంగా గూగుల్ తల్లికి కూడా చెమటలు పట్టించేలా రెచ్చిపోతుంది ఈ బ్యూటీ. కచ్చితంగా ఈ అందాల ఆరబోత చూసిన తర్వాత దర్శకుల నుంచి పిలుపు వస్తుందని ఆశపడుతుంది మాళవిక మోహనన్. తాజాగా నీటిలో ఈమె చేసిన హాట్ ఫోటోషూట్ ఒకటి వైరల్ అవుతుంది. రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంది ఈ ఫోటోషూట్. అందులో వైట్ క్యాస్ట్యూమ్లో అచ్చం దేవకన్యలా మారిపోయింది మాళవిక. ఇంత అందాన్ని చూసిన తర్వాత కూడా మన దర్శక నిర్మాతలు ఈమెపై ఫోకస్ చేయలేదంటే మాత్రం.. అంతకంటే దురదృష్టం మరోటి ఉండదేమో..? ప్రస్తుతానికి తెలుగుతో పాటు తమిళ, మలయాళంలోనూ నటిస్తుంది మాళవిక. రేపు ప్రభాస్ విడుదలైతే కానీ తెలుగులో ఈమె పరిస్థితి ఏంటనేది తెలియదు.

మనం సినిమా manamcinema

## అందానికి తగిన ప్రతిఫలం దక్కుతుందా..?




## వరుసగా మూడో సెంచరీ కొట్టిన బాలకృష్ణ..



నీ టైమ్ నడుస్తుంది బాబూ.. ఏం ముట్టుకున్నా బంగారం అవుతుంది.. నడిపించండి నడిపించండి అంటున్నారు ఇప్పుడు బాలయ్య అభిమానులు. 60 ఏళ్ళు దాటిన తర్వాత అదృష్టం కలిసొచ్చింది. దానికి ముందు కూడా బ్లాక్బస్టర్స్ ఇచ్చారు కానీ ఇప్పుడు వెర్షన్ 2.0 వర్షన్ బయటి కొచ్చింది. తాజాగా సీనియర్ హీరోలలో ఎవరికీ సాధ్యం కాని మరో రికార్డ్ అందుకున్నారీయన. క్రికెట్లో విరాట్ కోహ్లీ సెంచరీల మీద సెంచరీలు కొడుతున్నట్లు.. ఇక్కడ బాలయ్య కూడా ఇదే చేస్తున్నారు. వరసగా సెంచరీల మోత మోగిస్తున్నారు. 60 దాటిన తర్వాత గ్రౌండ్లో అదర గొడుతున్నారు. అఖండ తర్వాత వర్షన్ 2.0 చూపిస్తున్న ఈయన.. తాజాగా మరో అరుదైన రికార్డ్ అందుకున్నారు. భగవంత్ కేసరితో వరసగా మూడో సారి 100 కోట్ల క్లబ్లో అడుగు పెట్టారీ యన. అనిల్ రావిపూడి తెరకెక్కించిన భగవంత్ కేసరి అక్టోబర్ 19న విడుదలైంది. అఖండ, వీరసింహారెడ్డితో పోలిస్తే దీనికి ఓపెనింగ్స్ తక్కువగానే వచ్చాయి. అయితే సెలవులు పూర్తయ్యాక.. బాలయ్య ఆట షురూ అయింది. రోజురోజుకీ కేసరికి క్రేజ్ పెరుగుతుంది. తాజాగా 6 రోజుల్లోనే 100 కోట్ల మైలురాయి అందుకుంది భగవంత్ కేసరి. వరసగా మూడోసారి సెంచరీ కొట్టిన ఏకైక సీనియర్ బాలయ్యే. 1990లో నారినారి నడుమ మురారి, ముద్దుల మేనల్లుడు, లారీ డ్రైవర్ తర్వాత బాలయ్య హ్యాట్రిక్ కొట్టలేదు. 33 ఏళ్ళ తర్వాత అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరితో హ్యాట్రిక్ అందుకోవడమే కాదు.. వరసగా 3 సెంచరీలు కొట్టారీయన. అంతేకాదు.. ఓవర్సీస్లో ఈ మూడూ 1 మిలియన్ మార్క్ అందుకున్నాయి. అదీ ఓ రికార్డ్. మొత్తానికి బాలయ్య ఫుల్ స్పీడ్లో ఉన్నారిప్పుడు.

## సోషల్ మీడియాలో యాక్టివ్‌గా సమంత



సమంత ఇప్పుడు జోరుమీదున్నారు. అలాగని వరుసగా సినిమాలు చేసేస్తున్నారని అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఆమె జోరు మొత్తం సోషల్ మీడియాలోనే కనిపిస్తోంది. లేటెస్ట్గా సాకీ కోసం సమంత చేసిన ఫొటో షూట్ ఇన్స్టాలో ఇన్స్టంట్గా వైరల్ అయింది. నేను బ్రేక్ తీసుకున్నది సినిమాల నుంచేగానీ, సోషల్ మీడియా నుంచి కాదని ఓపెన్గానే షో చేస్తున్నారు సమంత. వారానికి ఒకసారి కచ్చితంగా ఏదో ఒక పోస్ట్ తన హ్యాండిల్ మీద ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, కమర్షియల్స్కి మాత్రం దూరం కాలేదు సామ్. సమంత ఇప్పుడు జోరు మీదున్నారు. అలాగని వరుసగా లు చేసేస్తున్నారని అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఆమె జోరు మొత్తం సోషల్ మీడియాలోనే కనిపిస్తోంది. లేటెస్ట్గా సాకీ కోసం సమంత చేసిన ఫొటో షూట్ ఇన్స్టాలో ఇన్స్టంట్గా వైరల్ అయింది. నేను బ్రేక్ తీసుకున్నదిల నుంచేగానీ, సోషల్ మీడియా నుంచి కాదని ఓపెన్గానే షో చేస్తున్నారు సమంత. వారానికి ఒకసారి కచ్చితంగా ఏదో ఒక పోస్ట్ తన హ్యాండిల్ మీద ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. మయొసైటిస్ గురించి అవగాహన కల్పించడానికి బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ ఓ దఫా వైరల్ అయ్యారు సామ్. ఆ తర్వాత కూడా విదేశాల్లో ఆమె తీసుకున్న ఫొటోలు వైరల్ అయ్యాయి. తాను ఎక్కడికి వెళ్లినా, తన ఆలోచనలు ఎలా ఉన్నా, ఏ పుస్తకాన్ని చదువుతున్నా, అందులో నచ్చిన కోట్ ఏం ఉన్నా, వెంటనే అభిమానులతో పంచుకోవడం అలవాటు చేసుకున్నారు సామ్. ఓ వైపు... తానెలా ఉన్నాననే విషయాన్ని కన్వే చేస్తూనే, మరోవైపు తాను రొటీన్గా ఎండార్స్ చేసే బ్రాండ్స్ని ప్రమోట్ చేస్తూనే ఉన్నారు సామ్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.